ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 31-03-2026 పేజీలు : 16

## పట్టణ పేదల సొంతింటి కల సాకారం ప్రభుత్వ సాయం అభినందనీయం



- జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవిత
- జేసీ, ఎమ్మెల్యే లతో కలిసి కడప నగరంలో టిడ్కో గృహాలకు గృహ ప్రవేశం

కడప,మార్చి 30 (విజన్ ఆంధ్ర) పట్టణ పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని.జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు

10 పేజీలో...

# ఇందిరమ్మ లబ్ధిదారులకు మహార్దశ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- నందిగామ మండలం బుగ్గోనిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం.
- మాకు సొంతింటి కల నెరవేరింది చాల సంతోషంగా ఉంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు బుగ్గ లక్ష్మిరవి.
- ఇంటి యజమాని బుగ్గ లక్ష్మిరవి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.

నందిగామ:మార్చ్ 30(విజన్ ఆంధ్ర న్యూస: తెలంగాణలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వం మహర్దశ కల్పించిందని లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ బుగ్గ సలయ్య ఆధ్వర్యంలో బుగ్గ లక్ష్మి రవి దంపతులకు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు నిర్వహించి ఇందిరమ్మ ఇంటిని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో పేదల సొంత ఇంటి కల సాకారం





చేస్తూ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు మహత్తరంగా జరుగుతున్నాయనీ అన్నారు.

16 పేజీలో...

## తాగునీటి సమస్యలతో ఇబ్బందులు

-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

-ఇందిరానగర్ కాలనీ వాసుల వినతి

రాయికల్, మార్చి 30 (విజన్ ఆంధ్ర): రాయికల్ పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికుడు పాలేపు బాలరాజు విన్నవించారు. కాలనీలో తాగునీటి ట్యాంక్ అసంపూర్తిగా ఉండటంతో పాటు చుట్టూ గడ్డి, చెత్త పెరిగి నీరు కలుషితమవుతోందని తెలిపారు. ట్యాంకులో బల్లులు, కప్పలు చనిపోతుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా మోటార్లు తరచూ పాడవుతున్నప్పటికీ మరమ్మతులు చేయడం లేదని, పలుమార్లు వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులకు తెలిపినా స్పందన లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఆపదకాలంలో ఆసరాకు సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు సిద్ధం

- వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి పశు పోషకులకు మంచి అవకాశం.
- అసిస్టెంట్ డైరెక్టర్ డా.. పి పెంటయ్య.



2 పేజీలో...

## పట్టణ పేదల సొంతింటి కల సాకారం ప్రభుత్వ సాయం అభినందనీయం

కడప,మార్చి 30 (విజన్ ఆంధ్ర) పట్టణ పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని.జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు
రాష్ట్ర రాజధాని అమరావతి నుండి ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్, హౌసింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది గృహాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మన జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి. కడప లక్ష్మీ నగర్ టిడ్కో కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్.సవిత తోపాటు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు.

10 పేజీలో...

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



----చెడు వ్యసనాలను దూరంగా తరిమేద్దాం

------జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

------జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

8 పేజీలో...

## భైంసాలో అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

భైంసా :మార్చ్ 30:విజన్ ఆంధ్ర : భైంసా: గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగంలో అతిథి అధ్యాపక నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య తెలిపారు. ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియాల్లో బోధించగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగినవారికి మరియు అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 1, 2026 సాయంత్రం 5 గంటల వరకు కళాశాల కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఇంటర్వ్యూ ఏప్రిల్ 2, 2026 ఉదయం 11 గంటల నుంచి నిర్వహించబడుతుందని, అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్‌ను 9963308287 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## పోతుగల్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

ముస్తాబాద్, మార్చి 30 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 1,53,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, అవసర సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ చైర్మన్ మామిండ్ల ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేసుగాని చంద్రమౌళి,



మెరుగు కిరణ్ కుమార్, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, వార్డు సభ్యులు శేఖర్, లక్ష్మీ నారాయణ, మినుప రాయమల్లు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెర్లుమద్దిలో దేవాలయాలకు అలారం లాక్‌లు ఎస్సై చేతుల మీదగా ప్రారంభం



ముస్తాబాద్, మార్చి 30 (విజన్ ఆంధ్ర) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో దేవాలయాల్లో ఆస్తి దోపిడీ ఘటనలను నివారించేందుకు అలారం లాక్‌లను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ సహకారంతో గ్రామంలోని గాయత్రి గుడి, హనుమాన్ దేవాలయం, ఎల్లమ్మ ఆలయం అలాగే కుల సంఘాల దేవాలయాల్లో ఈ భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌ఐ సిహెచ్ గణేష్ ప్రారంభిస్తూ మాట్లాడుతూ, దేవాలయాల్లో జరుగుతున్న దోపిడీలను అరికట్టేందుకు అలారం లాక్‌లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ చర్యతో దేవాలయాల భద్రత మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇతర గ్రామాల ప్రజలు కూడా తమ గ్రామ దేవాలయాల్లో ఇలాంటి అలారం లాక్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండని అధికారి

**-మండలంలో వ్యవసాయ అధికారి జాడ లేకపాయే.**

**- నెలల తరబడి సెలవుల్లో ఉంటున్న వైనం.**

**- రైతులకు అవగాహనా కార్యక్రమాలు శూన్యం.**

**- ఎరువులు కొనుగోలులో రైతులు అయోమయం**



అనంతగిరి, మార్చి 30 (విజన్ ఆంధ్ర): వ్యవసాయ అధికారి భాధ్యత ఎప్పటికప్పుడు రైతు వేదికల్లో విస్తరణ అధికారులను అప్రమత్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రైతులకు సాగు విషయాల్లో అవగాహన కల్పిస్తూ ఉండాలి. ఈ మేరకు మండలంలో మాత్రం వ్యవసాయ అధికారి అందుబాటులో లేని పరిస్థితి నెలకొంది. అనారోగ్య కారణాల దృష్ట్యా కొద్దిరోజుల వరకు విశ్రాంతి తీసుకోవడం అధికారులకు సహజ చర్య. కానీ ఆ అధికారి నెలల తరబడి సెలవుల్లో ఉండడం లేదా రైతులకు అందుబాటులో లేకపోవడం ఇలా ఆ అధికారి నిర్లక్ష్యం మూలంగా రైతులకు యూరియా ఇబ్బందులు తలెత్తడంతో పాటు రైతు భరోసా ఫార్మర్ రిజిస్ట్రేషన్ వంటి అనేక సేవలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా యూరియా యాప్ ద్వారా ఉపయోగాలను గ్రామాల వారిగా రైతులకు అవగాహన కల్పించకపోవడంతో యూరియా యాప్ ఉపయోగం తెలియని రైతులకు సకాలంలో యూరియా సరఫరా కాక పంట నష్టం భారీగానే వాటిల్లిందని రైతులు రోడ్లెక్కి వ్యవసాయ అధికారికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేసిన సంఘటనలు కూడా మండల వ్యాప్తంగా చాలానే ఉన్నాయి. అంతే కాక పంట నమోదు కార్యక్రమాల్లో పూర్తిస్థాయిలో విస్తరణ అధికారులను అప్రమత్తం చేయడంలో అలసత్వం వహించినట్లు కూడా రైతులు ఆరోపణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాల గ్రామ సభల్లో వ్యవసాయ అధికారిపై రైతులు పెద్ద సంఖ్యలో వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఆ అధికారి మాత్రం విధులకు రాకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరం. ఆయన నిర్లక్ష్యం మూలంగా మండల పరిధిలో కొన్ని చోట్ల ఎరువుల దుకాణంలో నాణ్యత లేని ఎరువులు కూడా రైతులకు అంటగడుతున్నరు. ఈ క్రమంలో తీవ్ర స్థాయిలో పంట దుగుబడి లేక రైతులు ఇబ్బంది పెడుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. కచ్చితంగా ఫెర్టిలైజర్లు దుకాణాలను పూర్తి స్థాయిలో పరిశీలించి రైతులకు అనుగుణమైన ఎరువులను సరఫరా చేయించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. ఈ మేరకు మండల వ్యాప్తంగా రైతులు ఇప్పుడు వీధులలో ఉన్న వ్యవసాయ అధికారిని బదిలీ చేసి రైతులకు అందుబాటులో ఉండే అధికారిని మండలానికి నియమించాలని కోరుతున్నారు. అధికారి పై గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ఘటనలు చాలానే ఉన్నాయి. మండలంలో ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో అది వ్యవసాయ అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో ఎరువుల దుకాణం దారులు వారు చెప్పిందే వేదంగా నాణ్యతలేని ఎరువులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల వ్యవసాయ అధికారి పని తీరుపై విచారణ జరిపి కొత్త అధికారిని నియమించాలని మండల వ్యాప్తంగా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆపదకాలంలో ఆసరాకు సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు సిద్ధం

**- వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి పశు పోషకులకు మంచి అవకాశం.**

**- అసిస్టెంట్ డైరెక్టర్ డా.. పి పెంటయ్య.**

కోదాడ, మార్చి 30 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాల ఉపయోగం పై పశు పోషకులకు అవగాహన కల్పించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. వేసవి వస్తుందంటేనే పశుపోషకుల గుండెల్లో భయం మొదలవుతుంది. భగ భగ మండే ఎండలతో పోటీగా మండే గడ్డి ధరలకు, గడ్డి కొనలేక, పశువుల్ని బైట తోలి మేపడానికి పచ్చిక లేక, ఎండ తాకిడి ఒక వైపు రోడ్డు ప్రమాదాలు, కరెంట్ తీగలు నీరు నిండిన బావులు ఒక వైపు పశువుల ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉండడమే భయానికి కారణం. ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పంట కోయగానే భూమి వనరులు ఉన్న పశుపోషకులు గడ్డి జొన్న పెంచుకొని వేసవిలో గడ్డికొరత అధిగమించడానికి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పశు గ్రాస విత్తనాలను పశువైద్యశాలల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచింది అన్నారు. ప్రస్తుతం పంట కోతలు మొదలవుతున్నందున, వరి చేలు కోయగానే అదే తడిలో గడ్డి జొన్నలు చల్లుకున్నట్లయితే అదే తేమతో గడ్డి జొన్న మొలుస్తాయని అవసరాన్ని బట్టి 10 రోజులకి ఒకసారి నీటి తడి అందిస్తే 45 రోజుల్లో మొదటి కోత వస్తుందని అన్నారు. ఆ పై ప్రతీ పదిరోజులకు ఒక సారి నీరు పెడుతూ కొద్దిగా పశువుల ఎరువు వేసినచో 20 రోజులకి ఒక కోత చొప్పున ఎకరాకి 20 నుండి 25 టన్నుల మేలైన పచ్చి పశుగ్రాసం వస్తుందని అన్నారు. అన్ని కాలాలను తట్టుకొని పెరిగే ఈ గడ్డి జొన్న భూమి ఉన్న రైతులతో పాటు భూమిలేనివారు కౌలు భూమిలో కూడా వేసుకోవచ్చని గడ్డి కొనడం కంటే పెంచిన ఖర్చు చాలా తక్కువని సూచించారు. పశువులు లేకుండా భూమి ఉండి నీటి వసతి ఉన్న రైతులు ఈ గడ్డిని పెంచి గడ్డి కత్తిరించే యంత్రం తో ముక్కలుగా పట్టి పాతిక కిలోల సంచుల్లో నింపి ఒక్క సంచి యాబది రూపాయలకు పశువుల రైతులకు విక్రయించుకోవచ్చు అన్నారు. అలా ఒక ఎకరం గడ్డితో తక్కువలో తక్కువ వేల రూపాయల ఆదాయం వస్తుందని అన్నారు. ఇక ఈ గడ్డి సంచులను పట్టణం లో లేదా గ్రామాల్లో ఒకటి రెండు పశువులు ఉన్నవారు రోజుకి ఒక బస్తా గడ్డి ఒక కిలో దాణా వేసుకుంటే నెలకి 2 వేల నుండి 2 వేల అయిదు వందలతో ఖర్చు తగ్గి పాలు పెరిగి మంచి లాభాలు పొందవచ్చు అన్నారు . ప్రత్యేకమైన పశుగ్రాస జొన్న గడ్డి పశువులకు కావలసిన శక్తి పీచు ఇతర మూలకాలు కలిగిన బలమైన పచ్చిమేత అని ఏపాటి కొద్దిగా సౌకర్యాలున్నా రైతులు ఆలస్యం చేయకుండా గడ్డిజొన్న సాగుచేసుకోవాలని అన్నారు. పశువుకి ఆరోగ్యం, పాలదిగుబడి పుష్కలం, రైతుకేమో అదనపు ఆదాయం పశోషకులకేమో ఖర్చు తగ్గి లాభాలను పెంచే పచ్చి పశుగ్రాసాన్ని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సూచించారు. 5 కిలోల ప్యాకింగ్ తో ఉన్న గడ్డి జొన్నలు అసలు ధర కాగా. 435 రూపాయలు కాగా సబ్సిడీ పోను. 109 రూపాయలకే అందివ్వడం జరిగిందని చెబుతూ గడ్డిజొన్నలకు వచ్చే రైతులు ఆధార్ కార్డ్ , చరవాణి నెంబరు తీసుకు రావాలని, ఈరోజు వివరాలను అదే రోజు భారత్ పశుధాన్ అప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని, తద్వారా అంతర్జాలం ద్వారా సైతం ఈ వేసవిలో ఎంత గడ్డి అదనంగా పెంచారు ఎన్ని పశువులకు లబ్ధి చేకూరింది అన్న విషయాలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది అన్నారు. పశుపోషకుల అవగాహనా కార్యక్రమములో కోదాడ మండల పశు వైద్యాధికారి డా బుక్యా మధు, సిబ్బంది రాజు, సాగర్, రాజేష్ వివిధ మండలాల పశుపోషకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు

# శాశ్వత పరిష్కారం..!

## పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన..

### జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి..

మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఎవరు కూడా నేటి సమస్యతో బాధపడవద్దని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో 5వ వార్డులో పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ..5వ వార్డులో గత కొంతకాలంగా నీటి సమస్యలతో బాధపడుతున్న ప్రజల దహార్తిని తీర్చడానికి 85 పైపులు వేస్తున్నట్లు తెలిపారు. అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని 10 వార్డులలో ఎక్కడా కూడా లీకేజీలు తాగునీటి సమస్య రాకుండా గ్రామపంచాయతీ సిబ్బంది జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉపసర్పంచ్ ఎస్ కె షరీఫ్, 5వ వార్డు సభ్యులు జినక ఉపేందర్,4వ వార్డు సభ్యులు నందిపాటి ఉప్పలమ్మ వెంకన్న,కారోబార్ యాదగిరి,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# 28వ వార్డులో శిధిల స్థితిలో కరెంటు స్తంభం

## వెంటనే మార్పు చేయాలి: ఎంసీపీఐయూ డిమాండ్

బెల్లంపల్లి మార్చి 30 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా కరెంటు స్తంభం శిధిలావస్థకు చేరిందని, పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎంసీపీఐయూ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కొత్త స్తంభం తెచ్చి ఉంచి కూడా సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అమర్చకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రస్తుతం ఎండాకాలంలో ఈదురు గాలులు వీచే పరిస్థితుల్లో ఆ స్తంభం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని, దాంతో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. కాబట్టి వెంటనే స్పందించి 28వ వార్డులో శిధిలావస్థలో ఉన్న కరెంటు స్తంభాన్ని మార్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 28వ వార్డు ప్రజలతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నోరుంటే అడిగేవాళ్లం.. ప్రాణముంది కాబట్టే ఏడుస్తున్నాం!

## - నిప్పుల వేసవిలో మూగజీవాల మూగ మరణ శాసనం!"

పెన్ పహాడ్,మార్చి 30( విజన్ ఆంధ్ర ) : "మేము మాట్లాడలేము కాబట్టే మా కష్టాలు మీకు అర్థం కావా? మా కడుపులో ఆకలి మంటలు, గొంతులో దాహం కేకలు మీకు వినపడవా?" – ఇది మండలంలోని పశువుల పాకల్లో, ఎండుతున్న చెరువు గట్ల దగ్గర నిలబడ్డ మూగజీవాల హృదయ విదారక ఆవేదన. వేసవి తీవ్రతకు తోడు, మానవ నిర్లక్ష్యం తోడవ్వడంతో పల్లెల్లో పశుసంపద పడుతున్న అగచాట్లపై 'అవి మాట్లాడితే ఎలా ఉంటుందో' అన్న కోణంలో ఈ ప్రత్యేక కథనం:

"మేము తాగుతున్నది నీరు కాదు.. మా కళ్ల నీరు!"

ఎండిపోయిన చెరువులో బురదను నాక్కుతున్న ఒక ఎద్దు ఇలా అంటోంది: "గతంలో మా ఊరి చెరువు మాకు దాహం తీర్చే దేవాలయం. ఇప్పుడు అది ఎడారిగా మారింది. మా యజమాని తొట్టిలో నీళ్లు పోస్తున్నాడు కానీ, మధ్యాహ్నం అయ్యేసరికి అవి వేడెక్కి నిప్పుల్లా మారుతున్నాయి. గుక్కెడు చల్లటి నీటి కోసం మేం ఏ దారి చూడాలో చెప్పండి?"

"నీడ లేని బతుకులు.. ఎండకు కాలిపోతున్న చర్మాలు!"

పాత రేకుల షెడ్ల కింద సెగలకు అల్లాడిపోతున్న ఒక ఆవు కన్నీటితో: "చెట్లన్నీ నరికేశారు.. ఉన్న పాకల్లో గాలి ఆడదు. మధ్యాహ్నం 12 దాటితే చాలు మా శరీరం కాలిపోతోంది. మాకు కూడా వడదెబ్బ తగులుతుంది, మాకూ గుండెపోటు వస్తుంది. కానీ మా బాధను ఎవరికి చెప్పుకోవాలి?"




"ఎండు గడ్డితో కుస్తీ.. మా ఆకలి తీరేదెప్పుడు?"

పచ్చగడ్డి లేక ఎండు గడ్డిని నములుతున్న ఒక దూడ దీనంగా అంటోంది: "నాకు పచ్చగడ్డి కావాలి.. అప్పుడే మా అమ్మ నాకు పాలిస్తుంది. కానీ పొలాలన్నీ ఎండిపోయాయి. పశుగ్రాసం కొనలేక మా యజమాని మమ్మల్ని అమ్మేస్తున్నాడు. మా ఆకలిని గుర్తించి ప్రభుత్వం మేత కేంద్రాలు ఎప్పుడు తెరుస్తుంది?"

మా విన్నపం (మూగజీవాల తరపున): చల్లని నీరు: వీధి వీధినా నీటి తొట్లు (చాటలు) ఏర్పాటు చేసి నిరంతరం చల్లటి నీరు నింపండి.పచ్చని ఆశ్రయం: మా పాకల మీద గడ్డి లేదా గ్రీన్ నెట్లు వేసి మమ్మల్ని కాపాడండి.మేత సరఫరా: తక్షణమే గ్రామాల్లో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వైద్యం: మొబైల్ పశువైద్య శాలల ద్వారా మాకు సకాలంలో మందులు అందజేయాలి"మనుషులారా.. మేం మాట్లాడలేం కావచ్చు, కానీ మాకూ ప్రాణం ఉంది. మేము బాగుంటేనే మీరు, మీ కుటుంబాలు బాగుంటాయి. ఈ వేసవిలో మాపై కరుణ చూపండి." అని మండలంలోని పశుసంపద వేడుకుంటోంది.

# నైట్ పెట్రోలింగ్ పవర్.. 18 పశువులు రక్షించిన ములుగు పోలీసులు

ములుగు, మార్చి 30 2026 విజన్ ఆంధ్ర: ఆదివారం అర్ధరాత్రి మూడుగంటల సమయంలో ఎస్ఐ రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు ములుగు చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఈ క్రమంలో గజ్వేల్ వైపు నుంచి హైదరాబాద్ దిశగా వెళ్తున్న వీఎం34డీ+9453 నంబర్ గల డీసీఎం వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో వెంటనే ఆపి తనిఖీ చేయగా, అందులో పశువులను అత్యంత క్రూరంగా కట్టి తరలిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులను గమనించిన డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు.

తదుపరి వాహనాన్ని పరిశీలించగా మొత్తం 18 పశువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ పశువులను ఎటువంటి ప్రభుత్వ అనుమతి, లైసెన్స్, లేదా వైద్య ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా అక్రమంగా హైదరాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనం యజమాని మహారాష్ట్రకు చెందిన అజీజ్ లడకు అని గుర్తించారు. పోలీసులు వెంటనే వాహనాన్ని స్వాధీనం చేసుకుని, పశువులను రక్షించి నమీప గోశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, పరారైన డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు



# ఆనందిత ఫౌండేషన్ సేవలకు గుర్తింపుగా సనాతన 2026 అవార్డు అందుకున్న జేసీ లక్ష్మణ్ వాడేకర్

నిర్మల్/మార్చి 30:విజన్ ఆంధ్ర.: సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఒక వ్యక్తి జీవితంలో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన సేవ అని నమ్మి, వేలాది మంది యువతకు దిశానిర్దేశం చేస్తున్న నిర్మల్ జిల్లా ముద్దుబిడ్డ, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మరియు లైఫ్ కోచ్ జేసీ లక్ష్మణ్ వాడేకర్ ని ప్రతిష్ఠాత్మకమైన 'సనాతన 2026' అవార్డు వరించింది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఘనమైన కార్యక్రమంలో ఆయన ఈ గౌరవాన్ని అందుకోవడం ద్వారా నిర్మల్ జిల్లా ఖ్యాతిని మరోసారి రాష్ట్ర స్థాయిలో చాటిచెప్పారు.

ఘనంగా పురస్కార ప్రదానోత్సవం

హైదరాబాద్ నగరం లో నారాయణగూడలో ఉన్న చారిత్రాత్మక కేశవ మెమోరియల్ కాలేజీ ప్రాంగణంలో రిఫ్లెక్షన్ భారత్ సనాతన కాన్క్లేవ్ 2026 కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేదికపై ప్రముఖ మేధావి మరియు విశిష్ట వ్యక్తి అమోఘ్ దేశ్‌పాండే చేతుల మీదుగా జేసీ లక్ష్మణ్ వాడేకర్ ఈ అవార్డును అందుకున్నారు. వివిధ రంగాలకు చెందిన విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు మరియు ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ పురస్కార ప్రదానం, ఆయన నిరంతర శ్రమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు.

కష్టాల కడలి నుంచి విజయ తీరాలకు..

లక్ష్మణ్ వాడేకర్ జీవిత ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఒక పాఠం. ఒక సాధారణ పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయినా, తల్లి పడుతున్న కష్టాన్ని కళ్లారా చూసిన లక్ష్మణ్ గారు,



కుంగిపోకుండా చదువే తన ఆయుధంగా మలుచుకున్నారు.

తొలి అడుగులు:

ప్రభుత్వ పాఠశాలలో వాలంటీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, అట్టడుగు స్థాయి నుంచి విద్యా వ్యవస్థను అర్థం చేసుకున్నారు.

వృత్తిగత ప్రయాణం:లి అనంతరం ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, విద్యార్థుల మానసిక స్థితిని, వారు ఎదుర్కొనే సవాళ్లను లోతుగా గమనించారు. ఇదే అనుభవం భవిష్యత్తులో ఆయనను గొప్ప 'లైఫ్ కోచ్'గా మార్చింది.

ఆనందిత ఫౌండేషన్: ఆశయాల వారధి

కరోనా విపత్తు కాలంలో సమాజం అనుభవించిన వేదనను చూసి చలించిన లక్ష్మణ్ , కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపాలని నిర్ణయించుకున్నారు. ఆ సంకల్పంతోనే 'ఆనందిత ఫౌండేషన్' ఆవిర్భవించింది. ఈ సంస్థ ద్వారా ఆయన అద్భుతమైన విజయాలను సాధించారు. విద్యార్థుల సాధికారత:లి ఇప్పటివరకు వెయ్యి కు పైగా పాఠశాలలను సందర్శించి, లక్ష మందికి పైగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.

నైపుణ్యాభివృద్ధి: గ్రామీణ యువతకు కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ క్వాలిటీస్ మరియు కెరీర్ గైడెన్స్ పై ఉచిత శిక్షణనిస్తున్నారు.

సామాజిక బాధ్యత: నిరంతర రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రాణదాతగా నిలుస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు.

టీచర్ ట్రైనింగ్:

ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణనిస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నారు.

కృతజ్ఞతా పూర్వక ప్రసంగం

అవార్డు స్వీకరించిన అనంతరం లక్ష్మణ్ వాడేకర్ మాట్లాడారు. "ఈ అవార్డు నాకు మాత్రమే కాదు, నన్ను నమ్మి నా వెంట నడిచిన నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు ఆనందిత ఫౌండేషన్ సభ్యులందరికీ అంకితం. ముఖ్యంగా నా గురువు, ప్రముఖ వక్త గంప నాగేశ్వర్ రావు మార్గదర్శకత్వం లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడిని కాదు" అని వినమ్రంగా తెలిపారు.

పెరుగుతున్న బాధ్యత

ఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన ప్రతినబూనారు. లక్ష్మణ్ వాడేకర్ ఈ విజయంపై జిల్లా ప్రజలు, విద్యార్థి లోకం మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

# రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి వసూళ్ల పర్వం..

### ఫోన్ పే కొట్టించుకున్న వైనం...

### అధికారులు చర్యలు తీసుకోవాలి...



విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 30) : రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి వసూళ్ల పర్వం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బాధితులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ మహబుబ్ పాషా గ్రామంలో ఇండ్ల మార్పిడి, ఇందిరమ్మ ఇండ్ల అనుమతుల కోసం, ఇతర అవసరాల కోసం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన బాధితుల నుండి, 40 వేలు, 20 వేలు,10 వేలు, 5 వేలు 2 వేలు, 1000, 500 వరకు వివిధ అవసరాల కోసం గ్రామస్తుల నుండి ఫోన్ పేలు కొట్టించుకున్నట్లు గ్రామ సర్పంచ్ కొంకటి రవికి, ఫిర్యాదు చేయగా సర్పంచ్ రవి స్పందించి ఎంపీఓ సమాచారం అందించగా గ్రామానికి చేరుకొని బాధితుల నుండి పూర్తి సమాచారాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా పై విచారణ చేసి శాఖ పరంగా చర్యలు తీసుకొని బాధితులకు తగినయం చేయాలని కోరుచున్నారు.

## పారుపల్లి లో నూతన రోడ్ల నిర్మాణానికి ప్రారంభం

ముత్తారం,మార్చి 30(విజన్ ఆంధ్ర) ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో,గ్రామంలో పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని 2,3వ వార్డుల్లో సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,జిల్లా కార్యదర్శి అంబటి చెంద్రమోగిలి, మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,పిఎసిఎస్ చైర్మన్ యాదగిరిరావు,సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్,ఉప సర్పంచ్ బోడ శ్యామల, యూత్ అధ్యక్షుడు కరుపాకల శ్రీకాంత్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ రోడ్డు నిభందలు పాటించాలి

### -- డీసీపీ రాజమహేంద్ర నాయక్

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 30, (విజన్ ఆంధ్ర) : ప్రతీ ఒక్కరూ రోడ్డు నిభందలు పాటించాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా సుస్ట్రో స్పెషాలిటీ ఆయిల్స్ మరియు ఐరా గురుకుల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సహకారంతో వాహన దారులకు ఉచితంగా హెల్మెట్లు అందజేశారు. అనంతరం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ డీసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. యువత అతివేగంగా వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు.



కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సుస్ట్రో సంస్థ ప్రతినిధులు వాహనదారులకు నాణ్యమైన హెల్మెట్లను అందించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి బీం శర్మ, ట్రైనీ ఐపీఎస్ మనీషా, సీఐ జి వేణు, ఎస్ఐలు రాజేష్ విజయ్, కుమార్, పోలీస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో..

### మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్..

మరిపెడ , విజన్ ఆంధ్ర : గత ఎన్నికల్లో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కనీస వేతనం 18000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసి రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అ ప్రజాస్వామ్యమని, ప్రభుత్వ దమన కాండను ఖండిస్తూ ఆశా కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసనగా మరిపెడ మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి భిన్నంగా నిరసన తెలిపారు.

ఎర్రని ఎండ నీ లెక్కచేయకుండా జాతీయ రహదారి పై గంటపాటు సంభింపజేసి ప్రభుత్వంకు కనువిప్పు కలగాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సంఘీభావాన్ని తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు ఆశా కార్యకర్తలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి హక్కులను తొక్కుతోందని ఆరోపించారు. వారికి కనీస వేతనం 18000 ఇచ్చి



ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు వంగూరు ఉపేంద్ర, మండల అధ్యక్షురాలు ఆసియా, ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాలు సుల్తాన్, ధనమ్మ లలిత, పార్వతమ్మ, సునీత, శైలజ, కైక, పద్మ, వరలక్ష్మి ,బుజ్జి, జమున, విజయలక్ష్మి, రమ, శ్రీలత, ఇంద్ర పార్వతి, రాహేల, గణిత, జ్యోతి, శోభ, వెంకటరమణ, రమాదేవి, అనురాధ, పద్మ, స్వరూప, నాగమణి, అరుణ,అనిత, మాధవి, తదితరులు ఉన్నారు.

# వైభవంగా సీతారాముల రథోత్సవం..

లికుకునూరుపల్లి, మార్చి 30, విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని గోదాసమేత రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం తెల్లవారుజామున సీతారామ లక్ష్మణులను గరుడ వాహనంపై ఉంచి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల కోలాట ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు మంగళహారతులతో స్వామివారికి నీరాజనాలు అర్పించారు. మాజీ సర్పంచ్ బోడపట్ల అయిలం యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లం ఐలయ్య కనుకవ్వ, ఉప సర్పంచ్ దొంతి సత్యం, పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్, మాజీ సర్పంచ్ కాసం నవీన్, మాజీ ఎంపిటీసీలు ఇండ్ల కనకయ్య, భూరమైన భూములు గౌడ్, మేఘన ఫౌండేషన్ చైర్మన్ మల్లం ఐలయ్య, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు ఉప్పల రాజు , గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు సమస్యలపై గ్రామ పంచాయతికి విజ్ఞప్తి మన ఊరు - మాన చరిత్ర

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) మార్చ్ 30: " మన ఊరు - మాన చరిత్ర - చారిత్రాత్మక కట్టడాల సంరక్షణ " లో భాగంగా పూర్వ అల్లకొండ ఖిల్లా అభివృద్ధి కోసం బాల్కొండ గ్రామ పంచాయతీ ద్వారా పలు తీర్మా ణాలు చేయాలని కోరుతూ అల్లకొండ (బాల్కొండ) ఖిల్లా పరిరక్షణ సమితి సోమవారం రోజు అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బుసం సత్యనారా యణ, కార్యదర్శి,సీని యర్ జర్నలిస్ట్ బి. ఆర్. నర్సింగ్ రావు, డా,, పవన్ కుమార్, సత్వావే సంతోష్ కుమార్ వినతి పత్రాన్ని గ్రామ పంచాయతీ పాలక మండలికి చెందిన సర్పంచ్ గాండ్ల రాజేష్, ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ లింగశీ, వార్డ్ మెంబర్ నవీన్, గార్లకు వినతి పత్రాన్ని అంద జేశారు.ఇదిలా ఉండగా పూర్వ అల్లకొండ రాజరిక పాల నలో ఖిల్లా తో పాటు ఖిల్లాతో ఊరు చుట్టూ కందకాలు ఉన్నట్లు నేటికీ ఆదారాలు ఉన్నాయని, ఇందులో విష సర్పాలను పోసించే వారని ప్రస్తుతము 25లి/లి శాతం కోటకు ఆనుకొని "సైదా నాభి ఘోరి వద్ద కందకము మాత్రమే మిగిలి ఉందని,మిగిలిన 75% కంద కము మొత్తము కబ్జాలకు గురై పోయిందని పైగా ఆనాటి కట్టడాలు నిర్మాణాలు ఇప్పటికీ ధ్వంసం అవుతున్నాయని వీటిని కూలిపోకుండా కాపాడ



వలసిన బాధ్యత గ్రామ పంచాయతీ తో పాటు బాల్కొండ లో పుట్టిన అన్ని మతాలవారు కాపాడు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారు వినతి పత్రంలో కోరారు.ఖిల్లా తీర్మానలైన (1). పూర్వ అల్లకుండా బాల్కొండ ఖిల్లా రహదారి నుండి ఖిల్లాలోని అత్త కోడళ్ళ భావి వరకు తారు రోడ్డు మరియు విద్యుత్ స్తంభా లు.(2). పూర్వపు అల్ల కొండ ఖిల్లా భూములతో పాటు కంద కాల భూములకు సరిహద్దు రాళ్లు పాతిశీచాలని కోరుతూ తీర్మానం చేసి డైరెక్టర్ కురావచ్చు శాఖ పురావస్తు శాఖ పంపాలని(3). పూర్వ హల్లో కొండ జిల్లా ను పర్యాటక కేంద్రంగా గుర్తించాలని (4).ప్రస్తుతం ఉన్న ఖిల్లా ఆను కొని ఖిల్లా విడి భూమిలో కొందరు ఖిల్లా గోడల వైపు ఇల్ల నిర్మాణలు జరిగాయి. వాటిని గుర్తించి తొల గించాలీ.మరియు కశీదకాల పై విడిభాగంలో ఎలాంటి వెంచర్ లేదా ఇల్లా నిర్మాణా లకు అను మతులు ఇవ్వరాదని పూర్వ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పూరా వస్తూ శాఖ ఆదేశాలు ఆమలు పరచాలని, (5).ఖిల్లాలో ఉపాధి హామీ కూలీలతో పేరుకు పోయిన ముళ్ళ పోదలతో పాటు పూర్వ కట్టడాలపై మొలిచిన చెట్లను తొలగింపు కోసం తీర్మానం చేసి కాపీలను డైరెక్టర్ పురావస్తు శాఖ పంపించాలని,(6).బాల్కొండ లో 5గురితో సర్వే బృందం ద్వారా ఫిబ్రవరి 2024 లో ప్రభుత్వ భూములు గుర్తింపు రిపోర్ట్ బయటికి తీయాలనీ కోరుతూ బాల్కొండ తహసీల్దర్ గారికి, జిల్లా కలెక్టర్ కు నిజామబాద్ తీర్మాణం పంపాలి (7).నిర్మల్ వెళ్లే దారిలో నిమ్మల నాయుడు రాజు కాలంలో " సింహ ద్వారం " నిర్మించారు. అలాగే బాల్కొండ లో కూడా సింహ ద్వారం " నిర్మించి రెండు వైపుల అల్లయ్య కొండయ్య ప్రతిమలు పెట్టడానికి తీర్మానం చేయాలని,(8).పూర్వ ఖిల్లా అభివృద్ధికి నిధుల కొరత ఉంటె ఊర్లోని ప్రతి ఇంటికి సంవత్స రానికి అదనశీగా 500/-వాసులు చెయ్యాలని తీర్మాణలు చేయాలనీ అల్లా కొండ ఖిల్లా పరిరక్షణ సమితి విజ్ఞప్తి చేసారు.సోమవారం రోజు ఇచ్చిన వినతి పత్రంలో గ్రామ పెద్దలైన అర్కరి గశీగాధర్, రమేష్,జెక్క నానీ, సళ్ళ తిరుమలేస్ పాల్గొన్నారు.

# చేవెళ్ల ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు పునరుద్ధరణ

## - డయాలసిస్ సేవలకు అంతరాయం ఉండనివ్వం: దేవర సమతావెంకట్ రెడ్డి



- డయాలసిస్ సేవలకు అంతరాయం
ఉండనివ్వం: దేవర సమతావెంకట్ రెడ్డి

చేవెళ్ళ,మార్చి 30 (విజన్ ఆంధ్ర): డయాలసిస్ రోగుల సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కారం కల్పించామని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఆమె దృష్టికి రావడంతో దీనిపై స్పందించి రూ.50 వేల వ్యయంతో వైరింగ్, పైపులైన్ పనులు నిర్వహించారు. పనులు పూర్తవడంతో డయాలసిస్ సేవలు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. దీంతో రోగులు ఉపశమనం పొందుతూ చైర్‌పర్సన్‌ను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సమతావెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని వివరించారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్రప్రసాద్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, ముదవత్ కృష్ణానాయక్, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, నాయకులు సాయిరెడ్డి, అజీజ్ (లియకత్) తదితరులు పాల్గొన్నారు.

# మండల బి ఆర్ ఎస్ నాయకులపై అక్రమ అరెస్టులు కేసులు బనాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



నడిగూడెం, మార్చి 30 (విజన్ ఆంధ్ర ) : మధ్యాహ్న భోజన వర్కర్ లకు బిల్లు లు పెండింగ్ బకాయిలు చెల్లించటలేదు మరియు ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదు అని శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తుటే అందులో భాగంగా ఈరోజు ఉదయం మార్గమధ్యలో అడ్డుకొని బి ఆర్ ఎస్ నాయకుల్ని నడిగూడెం పోలీసులు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా ప్రజల తరపున ఉద్యమాలు ప్రజా పోరాటాలు చేపడుతామని బి ఆర్ ఎస్ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ అన్నారు. అరెస్ట్ అయిన వారిలో.బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్.బి ఆర్ ఎస్ మండల ఉద్యమ నాయకులు. మహమ్మద్ రఫీ. మండల మైనార్టీ నాయకులు షేక్ జలీల్, బి ఆర్ ఎస్ నాయకులు శేషు, 4వవార్డ్ సభ్యులు పాలబోయిన నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడిన తిమ్మాజిపేట ఎస్ఐ

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 30 విజన్ ఆంధ్ర ఓ కేసు విషయంలో వ్యక్తి నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి ఎస్సై పట్టుబడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఒక కేసు విషయంలో ఈనెల 07న ఒక వ్యక్తి వద్ద నుంచి రూ. 30 వేలు డిమాండ్ చేసి రూ. 20వేలు లంచం తీసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట ఎస్సై హరిప్రసాద్ రెడ్డిని మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.ఇసుక కొడుతున్న ఓ వ్యక్తికి సంబంధించిన ట్రాక్టర్, జేసీబీని పట్టుకొని ఈనెల 5వ తేదీన ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి వివరాలను నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ అధికారులకు తెలిపారు. మైనింగ్ అధికారులు ఆ వాహనాలకు రూ. 60 వేలు ఫైన్ వేశారు. ఈ డబ్బులను ఈనెల 7వ తేదీన చెల్లించి వాహనాల రిలీజ్ కోసం పత్రాలను తెచ్చి ఎస్సైకి ఇచ్చాడు. రూ.30



వేలు ఇస్తేనే వాహనాలను విడుదల చేస్తాను అని ఎస్సై చెప్పాడు. మైనింగ్ ఫైన్ కట్టడంతో పాటు.. మళ్లీ రూ. 30 వేలు కట్టవలసి రావడంతో వాయిస్ రికార్డింగ్ లు. 20వేల రూపాయలు చెల్లించిన అంశాలతో ఆ వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అన్ని ఆధారాలతో ఏసీబీ అధికారులు సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్సైని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇుూ వెల్లడించారు.

# బల్మూర్‌లో విజయవంతమైన ప్రత్యేక వైద్య శిబిరం

అచ్చంపేట మార్చి 30 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సోమవారం మండల కేంద్రమైన బల్మూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచి శిరీష డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్ ప్రారంభించారు ఈ శిబిరంలో ప్రధానంగా కంటి దంత జనరల్ మెడిసిన్ చిన్నపిల్లల వైద్యులు ఆర్థోపెడిక్ స్త్రీల వైద్య నిపుణులు పాల్గొని మొత్తం 220 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు అదేవిధంగా మాత శిశు సంరక్షణ కిషోర్ బాలికల ఆరోగ్యం 14 సంవత్సరాల బాలికలకు (హెచ్ఐవి హ్యూమన్ పాపిలోమా ) వైరస్ గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించే టీకా యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది వడదెబ్బ నివారణ పై ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు మధుమేహం రక్త పోటు వంటి మవ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ నికిత దొరబాబు ఖదీర్



నరేన్ పూర్ణమ్మ సుష్మ స్థానిక వైద్యాధికారి డాక్టర్ విష్ణు ఫార్మసిస్టు శ్రీనివాసులు ఎస్సై రాజేందర్ ఎంపీడీవో రాఘవులు సి హెచ్ ఓ విజయ్ కుమార్ సూపర్వైజర్ వెంకటమ్మ నర్సింగ్ ఆఫీసర్ రాంపాల్ రెడ్యానాయక్ ఏఎన్ఎంసు హెల్త్ అసిస్టెంట్స్ ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మద్య రహిత గ్రామంగా 'చెట్ల ముకుందాపురం'

## జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ పొనుగోటి నరేందర్!

పెన్‌పహాడ్, మార్చి 30(విజన్ ఆంధ్ర ): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం చెట్ల ముకుందాపురం గ్రామం ఆదర్శవంతమైన నిర్ణయంతో వార్తల్లో నిలిచింది. గ్రామాన్ని సంపూర్ణ మద్యపాన రహిత గ్రామంగా మార్చాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత మార్చి 16న సర్పంచ్ పొనుగోటి నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ నిర్ణయంపై గ్రామస్తుల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీని నిర్వహించి, ఏప్రిల్ 1, 2026 నుండి గ్రామంలో పూర్తిస్థాయిలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, సోమవారం సర్పంచ్ పొనుగోటి నరేందర్ నేతృత్వంలో గ్రామ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గ్రామంలో తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, చెట్ల ముకుందాపురం గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. గ్రామ తీర్మానానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠినమైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన అక్కడికక్కడే ఆదేశించారు. అంతేకాకుండా, "తప్పకుండా మీ గ్రామాన్ని సందర్శిస్తాను" అని కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ కోరగా, అభివృద్ధి పనులకు పూర్తి మద్దతు ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు మెంబర్ సూరపల్లి సైదులు, గ్రామ యువజన నాయకులు సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 30 : సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని తాజా మాజీ సర్పంచులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్లు మాట్లాడుతూ తమ హయాంలో అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న విషయం యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు.అసెంబ్లీ నడుస్తున్న సమయంలో కనీసం మాజీ సర్పంచులకు రావలిసిన బిల్లుల గురించి కనీసం మాట ఎత్తకుండా పట్టించుకోకుండా ఉండడం, అసెంబ్లీ నడపడం సిగ్గుచేటన్నారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వంలోకి రాకముందు సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు అధికారంలోకి రాగానే మా సమస్యలను విస్మరించిదన్నారు.పెండింగ్ బిల్లుల కోసం సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు హైదరాబాద్ కి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్న సమయంలో తెల్లవారుజామున ఇంటి ముందుకి పోలీసులు వచ్చి అరెస్టు చేయడం హెయమైన చర్య అన్నారు.మాజీ సర్పంచుల పనిచేసిన పనులకు ఇప్పుడున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభోత్సవాలు చేస్తున్నారు కదా కనీసం అవగాహన లేకుండా మాట్లాడడం అరెస్టు చేయించడం ఏందని ప్రశ్నించారు.ఇలాంటి దౌర్జన్యాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన భూస్తాపితం అవుతుందని,సర్పంచులుగా గెలిచి గ్రామాలను అభివృద్ధి చేసిన దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గుర్తింపు ఇదన్నారు.త్వరలో గ్రామాలలో ఉన్న ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని,మంత్రి పొన్నం, సీఎం రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని మాజీ సర్పంచులు గద్దల రమేష్ బొమ్మగాని రాజేశం అశోక్ రెడ్డి కోరారు.



# విద్యార్థులు సేవాభావంతో సమాజానికి తోడ్పడాలి




## - ప్రిన్సిపల్ కాంచనలత
## - విజయవంతంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

చేవెళ్ల,జనవరి 30 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు సేవాభావంతో సమాజానికి తోడ్పడాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సి.కాంచనలత అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధి కమ్మెట గ్రామంలో మార్చి 23 నుంచి 30 వరకు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. వారాంతం పాటు సాగిన శిబిరంలో విద్యార్థి వాలంటీర్లు గ్రామ సేవ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.సి.కాంచనలతతో పాటు జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జితేందర్, డా.ఎం.ఏ.మాలిక్ మాట్లాడుతూ... సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.రమేష్ బాబు శిబిర కార్యక్రమాలను సమీక్షించి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శుభ్రత, ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు గ్రామస్థులతో పరస్పర చర్చలు కూడా జరిగాయి. శిబిరం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా "నాట్ మీ బట్ యూ" నినాదాన్ని ఆచరణలో చూపిన ఈ శిబిరం అందరికీ ప్రేరణగా మారిందని అన్నారు.

# పోతుగల్‌లో సర్పంచ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ముస్తాబాద్, మార్చి 30 (విజన్ ఆంధ్ర) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సోమవారం సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అనమేని రాజు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ.1,53,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, అవసర సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మామిండ్ల ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేసుగాని చంద్రమౌళి, మెరుగు కిరణ్ కుమార్, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, వార్డు సభ్యులు శేఖర్, లక్ష్మీ నారాయణ, మినుప రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొనుగోలుదారు (ఆర్గనైజర్) పట్టించుకోవడం లేదు



## -- ఆడ మగ మొక్కజొన్న కొనుగోలు పై నిర్లక్ష్యం...
## -- మండల తాసిల్దార్ కు మొరపెట్టుకున్న తవిసి బోడు రైతులు...

సింగరేణి,మార్చి30(విజన్ ఆంధ్ర) : కోతకు వచ్చిన పంటను ఆర్గనైజర్ పట్టించుకోవడంలేదని,తమకు న్యాయం చేయాలంటూ రైతులు గ్రీవెన్స్ డే లో మండల తాసిల్దార్ కు మొరపెట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే సింగరేణి మండల పరిధిలోని తవిసిబోడు గ్రామానికి చెందిన సుమారు 45 ఎకరాలలో క్రిస్టల్ కంపెనీ వారి 662 సీడ్ ను తీగల బంజరకు చెందిన ఎస్.కె సైదా ఆర్గనైజర్ ద్వారా తవిసిబోడు కు చెందిన భూక్య చందర్ ఏజెంట్ సాయంతో నవంబరు నెలలో ఆడ మగ మొక్కజొన్న పంటను వేయించడం జరిగింది అన్నారు.అట్టి సీడ్స్ క్వింటాకు 3200 రూపాయలు చొప్పున గిట్టుబాటు ధర వస్తుందని చెప్పారన్నారు.ప్రస్తుతం మొక్కజొన్న కోతకు వచ్చింది కానీ! మొక్కజొన్నను తీసుకపోవడం లేదని,ఇప్పటికే నాలుగు నెలల పది రోజుల వ్యవధి గడిచిపోయింది అన్నారు.పంట బాగా ఎండిపోయిందని,అట్టి ఆర్గనైజర్ కి ఫోన్ చేస్తే రావడంలేదని అన్నారు.రైతులు నష్టపోవాల్సి వస్తుందని,ఆర్గనైజర్ ను పిలిపించి తమకు న్యాయం చేయవలసిందని తాసిల్దార్ కు గ్రీవెన్స్ డే లో విన్నవించుకున్నారు.దీనిపై స్పందించిన తహసల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆర్గనైజను పిలిపించి మాట్లాడి నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతు కుటుంబాలు పాల్గొన్నారు.

# ఉప్పరగూడెం సర్పంచి: గ్రామ అభివృద్ధికి అంకిత భావం తో పని చేస్తా.

చౌటకూర్ మార్చి 30( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచి తన వంతు సహాయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ మల్లేశం నేను ఇప్పటికే సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసాను. రాబోయే రోజుల్లో కూడా మన గ్రామం మండలంలోని గొప్ప గ్రామంగా పేరు తీసుకురావడానికి ఆశిస్తున్నాను. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి ఎప్పటికే చేస్కున్నాము అంగన్వాడీ భవనం పని జరుగుతున్నది అతి తొందరలోనే పూర్తికాబోతుంది. అందరికీ నా కృతజ్ఞతలు ఇలాగే గ్రామ అభివృద్ధి కోసం మీవంతు సహకారం ఉండాలని కోరుతున్నాను ముందు ముందు మరి ఇంకా ఎన్నో పనులు తీసుకొచ్చి గ్రామానికి కృషి చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మల్లేశం, అభిలాష్ , మహీందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు శివ కుమార్, వార్డు మెంబెర్స్ ఇతరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2007 పట్టాలు... ఇప్పటికీ సౌకర్యాలు లేవు: లబ్ధిదారుల ఆవేదన

## ఇందిరమ్మ కాలనీలో పరిస్థితులపై నివేదిక పంపిస్తాం: సబ్ కలెక్టర్ హామీ



బెల్లంపల్లి, మార్చి 30 విజన్ ఆంధ్ర : తాండూర్ మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సోమవారం సందర్శించారు.

2007లో పట్టాలు అందజేసినప్పటికీ ఇప్పటికీ రోడ్లు, విద్యుత్, మంచినీటి వంటి ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని కాలనీ లబ్ధిదారులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

సబ్ కలెక్టర్ మనోజ్ స్పందిస్తూ, ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, సర్పంచ్ ఆకుల వెంకటేష్, తహశీల్దార్ జ్యోష్ణ, ఎంపిడివో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ జాన్ ఆర్ ఐ ఏజజోద్దీన్ తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# పెండింగ్ రైతు భరోసా నిధుల విడుదలతో పాటు లింగంకుంట చెరువు నింపాలని బీజేపీ డిమాండ్

బెల్లంపల్లి, మార్చి 30 విజన్ ఆంధ్ర తాండూర్ మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సోమవారం సందర్శించారు.

2007లో పట్టాలు అందజేసినప్పటికీ ఇప్పటికీ రోడ్లు, విద్యుత్, మంచినీటి వంటి ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని కాలనీ లబ్ధిదారులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

సబ్ కలెక్టర్ మనోజ్ స్పందిస్తూ, ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, సర్పంచ్ ఆకుల వెంకటేష్, తహశీల్దార్ జ్యోష్ణ, ఎంపిడివో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ జాన్ ఆర్ ఐ ఏజజోద్దీన్ తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిపై అక్రమ కబ్జా...

## - ఆందోళనలో అల్లీపూర్ ప్రజలు
## -చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌కు వినతి



సమర్పించారు. ఆక్రమణదారులు భూమి చుట్టూ ఖనీలు వేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఆక్రమణల వల్ల భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు ఈ విధంగా కబ్జా కావడం వల్ల అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూమిని రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# సర్పంచ్ సంపత్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి సిసి రోడ్డుకి భూమి పూజ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం రోజున సిసి రోడ్ ని గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల సంపత్ మాట్లాడుతూ స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ఎస్సీ కాలానికి సిసి రోడ్డు మంజూరయిందని అన్నారు. ప్రజా ప్రగతి పాలనలో భాగంగా అన్ని గ్రామాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ తెలిపారు. అనంతరం ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ స్వరణ్ కుమార్,వార్డు సభ్యులు పి రాజు, కార్తీక్, రేణుక జోత్స్న, శ్రీశైలం, పంచాయతీరాజ్ ఏఈ రవిచంద్ర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాత జ్ఞాపకాలకు కొత్త ఊపిరి...

## - దేవుని ఎర్రవల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చేవెళ్ల,మార్చి 30 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దేవుని ఎర్రవల్లి జడ్పీహెచ్ఎస్ లో 2005–06 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, దాదాపు రెండు దశాబ్దాల అనంతరం ఒకే వేదికపై కలుసుకుని తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వార్డులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఈ సమావేశంలో పాత స్నేహితులు ఒకరినొకరు చూసుకుని ఆనందంతో మురిసిపోయారు. చిన్ననాటి సంఘటనలు, పాఠశాల రోజుల సరదాలు, అప్పటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రత్యక్షంగా ఆహ్వానించలేకపోయినా, వారిని హృదయపూర్వకంగా స్మరించుకున్నారు. గురువుల మార్గదర్శనం వల్లనే తాము ఈ స్థాయికి చేరుకున్నామని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా పేర్కొన్నారు. వారి బోధనలు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేసుకున్నారు.

# ఇకనైనా ప్రభుత్వం మాపై మొండివైఖరి వీడనాడాలి

- న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి
- విద్య అర్హత ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలి
- ఆర్టిజన్ ఏపీఎస్ ఈబి సర్వీస్ రూల్స్ అమలయ్యేలా చూడాలి
- జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి
- సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రం చేస్తాం
- ఏప్రిల్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతాం
- టీవీఏఈ జేఏసి రాష్ట్ర నాయకులు కావలి వెంకటేష్ హెచ్చరిక

షాద్ నగర్, విజన్ ఆంధ్ర మార్చ్ 30: షాద్‌నగర్ డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. డివిజన్ జేఏసీ చైర్మన్ కే. ఆంజనేయులు, కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీవీఏఈ జేఏసీ రాష్ట్ర నాయకులు కావలి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్టిజన్ కార్మికులపై ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. విద్యుత్ ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్లకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని కోరారు. అన్మాన్డ్, సొసైటీ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. పీస్ రేట్ కార్మికులు, ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లు, మీటర్ రీడర్లు, ఎస్పీఎం కార్మికులు, హమాలీలకు జీవో నం.11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2026 పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్టిజన్లు, అన్మాన్డ్ వర్కర్లు, స్పాట్ బిల్లర్లు, ఎస్పీఎం వర్కర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఏప్రిల్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు హెచ్చరించారు. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శేఖర్, యాదగిరి , రఘుపతి జేఏసీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 30, (విజన ఆంధ్ర) : ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా (232) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం, స్థానికంగా నివాసం ఉంటున్న ఆర్ దీనమ్మ, రెవెన్యూ శాఖకు సంబంధించి తన తండ్రి పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఎకరం 36 గుంటల భూమిని తన పేరు మీదకు మ్యుటేషన్ చేసి కొత్త పట్టాదారు పాస్ బుక్ ఇవ్వగలరని మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ఘన్‌పూర్ పట్టణంలో స్థానికంగా నివాసం ఉంటున్న గీతాదేవి రాథోడ్, 2019వ



సంవత్సరంలో 623.25 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేయగా, ఇప్పుడు తమ కుటుంబ అవసరాల నిమిత్తం అమ్మకానికి చూడగా హౌస్ సైట్స్ అని చూపిస్తుందని, రిజిస్ట్రేషన్ కావడం లేదని, ఈ విషయమై తగు విచారణ జరిపి, తమకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించనైనది. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరామ్, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు - సీఐ రేణుక

అందోల్ /మెదక్ మార్చ్ 30(విజన్ ఆంధ్ర): రేగోడ్ మండల మక్త వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ముఖ్య అతిగా విచ్చేసిన అల్లాదుర్గం సీఐ రేణుక ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు

ప్రతి గ్రామంలో శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకొని ఆయా గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్ అధికారులతో సమానమని సీ.ఐ రేణుక తెలిపారు. ఎస్సై పోచయ్య మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ముందుగా శాంతి భద్రతలతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

మక్త వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ నాగమోల్ల సంగమేశ్వర్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని. కెమెరాల ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో సీఐ రేణుక మేడం, ఎస్సై పోచయ్య సహకారంతో పోలీస్ కళాబృందాన్ని గ్రామానికి తీసుకొని వచ్చి వారిచేత శాంతిభద్రతలపై వినూత్న అవగాహన కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్ ,వార్డ్ మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంగప్ప,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి రహదారి వివాదం..

## ప్రజావాణిలో వినతి

## -మైతాపూర్ గన్నెగుట్టపై కనకదుర్గమ్మ ఆలయానికి దారి చూపాలంటూ నాయకుల డిమాండ్

రాయికల్, మార్చి30(విజన్ ఆంధ్ర) : మండలంలోని మైతాపూర్ గ్రామంలో గన్నెగుట్టపై ఉన్న కనకదుర్గాదేవి ఆలయానికి రహదారి సమస్యపై స్థానిక నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆలయాన్ని భక్తులు విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయానికి సమానంగా భావిస్తూ "మరో ఇంద్రకీలాద్రి"గా పిలుస్తారని,గత వంద సంవత్సరాలుగా ఈ ఆలయానికి ప్రభుత్వ నక్షా ప్రకారం రహదారి ఉన్నప్పటికీ,ఇటీవల రహదారి నిర్మాణంలో వివాదం తలెత్తిందని,ఆలయానికి వెళ్లే దారిని అభివృద్ధి చేయడానికి రాజ్యసభ సభ్యుడు దామోదరరావు నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు కాగా,సిమెంట్ రహదారి పనులు ప్రారంభమయ్యాయని,అయితే పక్కనే ఉన్న కొంతమంది భూ పట్టాదారులు రహదారి లేదని పేర్కొంటూ పనులను అడ్డుకున్నట్లు ఆరోపించారు. అంతేకాక,రహదారి వేస్తే ఆత్మహత్యలకు పాల్పడతామని బెదిరింపులు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు స్పందించలేదని నాయకులు విమర్శించారు.

ఇప్పటికైనా అధికారులు స్వయంగా స్థలాన్ని సందర్శించి,నక్షా ప్రకారం హద్దులు నిర్ణయించి రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. లేని పక్షంలో మంజూరైన నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని,తద్వారా ఆలయ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ఆలయానికి రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతుండగా,మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి,జిల్లా మంత్రి,స్థానిక ఎమ్మెల్యేలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనుమల్ల రమ,బూస గంగ మల్లయ్య,భూపల్లి పరమేశ్వర్,తొగిటి నవీన్ కుమార్,నాయకులు అనుమల్ల సత్యనారాయణ,మ్యాదరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ధర్మారెడ్డి...

### సభ్యులకు సేవలు.. 30 లక్షల నిలువ...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 30) : లింగాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గూడ ధర్మారెడ్డిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ధర్మారెడ్డి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం 8 సంవత్సరాలు పూర్తి చేసుకుందని 255 మంది సభ్యులు సంఘంలో ఉన్నారని, 30 లక్షల రూపాయల వరకు సంఘంలో నిల్వ ఉన్నాయని, సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సంఘం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అధ్యక్షులుగా కూడా ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్నారపు రాజిరెడ్డి, కొంతమంది పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు ధర్మారెడ్డి తెలిపారు. తమ నియాగమకానికి కృషి చేసిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చేవెళ్ల,మార్చి 30 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధిలోని హస్తేపూర్ గ్రామ శివారులోని చెరువులో సోమవారం ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా, ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

మృతుడి వివరాలు..

కుడి చేతిపై చిన్న టాటూ ఉంది. స్కై బ్లూ కలర్‌లో పూల డిజైన్ ఉన్న షర్ట్ ధరించి ఉన్నాడు. బ్రౌన్ రంగు ప్యాంట్, తెలుపు రంగు హాఫ్ బనియన్, నేవీ బ్లూ కలర్ లోదుస్తులు ధరించి ఉన్నాడు. మెడలో ఎరుపు దారంతో రుద్రాక్ష మాల ఉంది. కుడి కాలికి నల్ల దారం, కుడి చేతికి ఎరుపు దారం, నడుముకు నల్ల దారం కట్టుకుని ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే ఈ 8712663442, 8712663448, 8712663449, 8712680420 ఫోన్ నంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతుడి గుర్తింపుతో పాటు మరణానికి గల కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## నేడు ఊట్కూర్ తైబజార్ సంత వేలం

ఊట్కూర్, మార్చి 30 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ : మండల కేంద్రంగ్రామ సంత మంగళవారం ఉదయం 10 గంటలకువేలంనిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఎం.రేణుక భరత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు ఈనెల 31 ఉదయం 10 గంటల లోపు రూ 25 వేలు డిపాజిట్ చెల్లించిన వారు వేలంలో పాల్గొనాలని గడువు తర్వాత వారి డిపాజిట్లు స్వీకరించబడవని పేర్కొన్నారు. టెండర్ దక్కిన వారికి వేలం డబ్బులు మినహాయించి, మిగతా వారికి ఐదు రోజుల తర్వాత డిపాజిట్ డబ్బులు వాపాసు చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

వేలంపాటలో నిబంధనలు.

ఎవరైనా వేలంకు సంబంధించిన గతంలో బకాయిలు ఉన్నచో వారు వేలంలో పాల్గొనేందుకు అనర్హులని,వేలం పొందిన గుత్తేదారు సంతలో ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చూసుకోవాలన్నారు.

వేలంలో డిపాజిట్లు రూ. 25 వేలు చెల్లించినవారు మాత్రమే వేలంపాటలో పాల్గొనాలన్నారు. వేలం పాటలో వేలం పొందిన వ్యక్తి రెండవ, మూడవ వ్యక్తి డిపాజిట్లు ఉంచుకొని మిగితా వారి డిపాజిట్లు చెల్లిస్తున్నట్లుతెలిపారు. వేలం దక్కించుకున్న వ్యక్తి ఈనెల 31 సాయంత్రం 5 గంటల లోపు 100 శాతం డబ్బులు చెల్లించాలని

గ్రామ పంచాయితీ నిర్ణయించిన ధరలు ప్రకారం మాత్రమే వసూలు చేయాలన్నారు.

కూరగాయలు విక్రయించే వారికి రూ..10, గ్రామానికి వచ్చే లారీలకు రూ. 100, ఆటో, టాటా ఏస్, మహీంద్రా మొ. రూ 50, గ్రామపంచాయితీ నిర్ణయించిన ధరల కన్నా ఎక్కువ వసూలు చేసినట్లు పిర్యాదు వచ్చి నిర్ధారణ అయితే షరతులు లేకుండా వేలం రద్దుచేసిడబ్బులుతిరిగి ఇవ్వబడదని మరోసారి వేలంలో పాల్గొనేందుకుఅనర్హులని తెలిపారు.గ్రామపంచాయితి నిర్ణయించిన ధరల పట్టిక గుత్తేదార్ మార్కెట్లో ఏర్పాటు చేయాలన్నారు.

తై బజార్ సమయం 01-04-2026 నుండి 31-03-2027 వరకు వర్తిస్తుందని తెలిపారు.

వేలం పొందిన వ్యక్తి మరుసటి రోజు ఒప్పంద పత్రాన్ని రిజిస్టర్ అగ్రిమెంట్ చేయించి గ్రామ పంచాయతీకి సమర్పించాలని వేలం నిర్వహణ లేదా రద్దు చేయుటపై తుది నిర్ణయం గ్రామపంచాయతీ కార్యాలయానికి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు తైబజార్ వేలంలో పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## అబ్బురపరిచే పాటలతో పాఠశాల

### సాహిత్యం లో ఉన్న మకరందం సంగీతంతో చెవిన వేసుకుంటే

### మానసిక ఆరోగ్య సమస్యలు కుదుట పడుతున్నాయి

### మై మర్చిపోతున్న సాహిత్య సంగీత ప్రియులు

విజన్ ఆంధ్ర(30) హైదరాబాద్ :సంగీత సాహిత్యంతో మనిషి జీవనానికి సంబంధం: ఈసాహిత్య సంగీత ప్రయాణం 11వ శతాబ్దంలో నన్నయ కాలం నుండి ప్రారంభమై, భక్తి ఉద్యమాలు, జానపద కళలు, ఆధునిక సినిమా పాటల వరకు అభివృద్ధి చెందింది, ప్రాచీన కావ్యం నుండి శ్రీశ్రీ మహా ప్రస్థానం వంటి విప్లవాత్మక రచనల వరకు తెలుగు సాహిత్యం, సామాజిక మానవీయ దుఃఖాన్ని మరియు సంస్కృతిని ప్రతి బింబిస్తూ నేటి వరకు జానపద, సినీ సాహిత్యం కవుల కలాల ద్వారా విప్లవాత్మక మైన భావోద్వేగ పూరితమైన సాహిత్యాన్ని అందిస్తూ వస్తుంది, పురాణాలలోని అరుదుగా తెలిసిన ఘట్టాలు తెలుగు భాషా, కావ్య సంప్రదాయానికి ఆధార మయ్యాయి, పురాణాలలోని ఘట్టాల నుండి గ్రహించిన ఆఖ్యాన లేదా ఖండ అనే సాహిత్య రచనలు, చరిత్ర విజయ విలాస మరియు అభ్యుదయ ప్రాచుర్యం పొందాయి, తెలుగు సినిమా పాటల సాహిత్యం మరియు సంగీత చరిత్ర 1950ల నుండి అద్భుతమైన పరిణామాన్ని చవి చూసింది, ఆత్రేయ, వేటూరి, సిరివెన్నెల వంటి గొప్ప గీత రచయితలు, ఘంటసాల, ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, ఇళయ రాజా వంటి దిగ్గజాలు సంగీతాన్ని సాహిత్య విలువలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు, పాత కాలపు మెలోడీల నుండి ఆధునిక బీట్స్ వరకు తెలుగు పాట సజీవంగా ప్రసిద్ధి గాంచుతూ వస్తుంది, తెలుగు సంగీతంలో మనిషి భావాలను, జీవిత గమనాన్ని రాగాలు ప్రతి బింబిస్తాయి, విషాదానికి శివరంజని వంటి రాగాలు, ఆనందానికి వసంత రాగాలు మనిషి మనస్తత్వానికి దగ్గరగా ఉంటూ ప్రకృతితో అనుసంధానిస్తాయి, భావ వ్యక్తీకరణ మనిషిలోని సంతోషం, దుఃఖం. ప్రేమ. విరహం వంటి భావాలను రాగాల సంగీతం ద్వారా పాటలు వ్యక్త పరుస్తాయి, సంగీతం మనిషి మానసిక స్థితిని మార్చే, గుండె వ్యాధుల తీవ్రతను తగ్గించే శక్తి ఉందని చెబుతారు, జీవన అనుబంధం మంచి మనిషి హృదయమున్న మనిషి వంటి చలన చిత్ర పాటలు మానవ సంబంధాలను, మనుషుల స్వభావాలను చిత్రించాయి, ప్రతి కళకు ప్రకృతి యే ప్రేరణ కదా సంగీతంలోనూ అంతే, ప్రకృతి చూపే వ్యత్యాసాలకి వర్ణాలకి బావ దృశ్యాలకి ప్రతి బింబముగా కళాకారుని మనసులో ఉద్భవించినవే వివిధ రాగాలు, కాలం గడిచే కొద్దీ ఎక్కువ తెలుగు పదాలు తెలిసిన రచయితలు తక్కువ అయిపోతున్నారు, పాఠశాల అనే పేరుతో సంగీత ప్రియులను ఆకట్టుకుంటూ, ఒక వేదికను ఏర్పాటు చేసి అతి తక్కువ కాలంలోనే ప్రసిద్ధి చెందారు పాటశాల నిర్వాహకులు, సంగీత ప్రియుల్ని ఆకర్షిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ----చెడు వ్యసనాలను దూరంగా తరిమేద్దాం

### ------జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### ------జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట ప్రతినిధి మార్చ్ 30 (విజన్ ఆంధ్ర) డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి సమాజాన్ని విముక్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ లు పిలుపునిచ్చారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలల విద్యార్థులతో కలిసి చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నుండి మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెట్రో ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ఈగల్ ఫోర్స్ ,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ -- మాదకద్రవ్యాల నివారణ (మాదకద్రవ్యాలకు వద్దు చెప్పండి) అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ , ఎస్పీ లు విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ప్రొజెక్టర్ ద్వారా షార్ట్ ఫిలిం వీడియోలు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత వహించాలన్నారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారని, వాళ్ళు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. దేశం మనదే.. తేజం మనదే.. ఎగురుతున్న జెండా మనదే అనే దేశ భక్తి గీతం మాదిరిగా .. ఊరు మనదే .. జిల్లా మనదే.. రాష్ట్రం మనదే.. అన్నట్లు మనం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్టేట్ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఇంటెలిజెన్స్ సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృతంగా దాడులు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం డ్రగ్స్ అనేవి ఒక విధంగా టెర్రరిస్టులాంటివని, ఇవి దేశ భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారిగా మారాయని తెలిపారు. యువత ఎక్కువగా ఉన్న భారతదేశాన్ని బలహీనపరచేందుకు డ్రగ్స్‌ను ఒక ఆయుధంగా ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణుబాంబులు అవసరం లేదని, ఆ దేశ యువతను చెడు మార్గంలోకి నెట్టేస్తే చాలు అని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే యువత భవిష్యత్తు పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోతుందని, అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు.

అందువల్ల విద్యార్థులు, యువత ఈ చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండి దేశ అభివృద్ధికి పునాదులు వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజంలో అవగాహన పెంచుతూ యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్స్‌గా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు గమనించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. డ్రగ్స్‌ను ఒక్కసారి తాకితే జీవితాంతం దాని ప్రభావం ఉండే ప్రమాదం ఉందని, అందువల్ల యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ సమాజాన్ని కాపాడే యోధులుగా మారాలని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, అందరూ కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రీలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈగల్స్ ఫోర్స్ డి.ఎస్.పి పుష్పన్ కుమార్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డి ఎం హెచ్ ఓ జయచంద్రమోహన్, ఆర్ టి ఓ మేగా గాంధీ, ఎక్సైజ్ సీఐ అనంతయ్య, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, నరేష్, గాయత్రి, కృష్ణ చైతన్య, గురవయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### అసంబ్లీ ముట్టడికి యత్నించిన మాజీ సర్పంచ్‌ల

# ముందస్తు అరెస్టు

### - సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



అందోల్ /మెదక్ మార్చ్ 30(విజన్ ఆంధ్ర): రేగోడ్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు మాజీ సర్పంచులు ఇంటి దగ్గరికి వెళ్లి వారిని ముందస్తుగా అరెస్టులు చేసి రేగోడ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సర్పంచ్ ఫోరం మాజీ ఉపాధ్యక్షులు సుంకే రమేష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ లను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం సరికాదని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా మొండి వైఖరిని వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేగోడ్ మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు యం.రవీందర్ మాట్లాడుతు మేమూ అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి చేసి మూడున్నర సంవత్సరాలు అవుతున్న కూడా ఇంకా బిల్లులు ఇవ్వటం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి వైఖరినే కొంసాగిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మా పోరాటం ఆగదని హెచ్చరించారు.అరెస్ట్ ఐనవారిలో రేగోడ్ మాజీ సర్పంచ్ నర్సింలు, చౌదర్ పల్లి సర్పంచ్ సురేందర్, మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలీస్ పట్లోళ్ళ అమర్ గురునాథ్ రెడ్డి ఉన్నారు.

## బోధన్ సొసైటీ మాహాజన సభ...

బోధన్, మార్చి 30(విజన్ ఆంధ్ర) : బోధన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ సమావేశం అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ రవీందర్ అధ్యక్షతన పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి ఉమాకాంత్ జమా,ఖర్చుల పట్టిక, సంఘ లావాదేవీలను చదివి వినిపించి తీర్మాణాలు చేశారు. యూరియా యాప్ తొలగించాలని లేదా సంఘ పరిధిలోని గ్రామాలు మాత్రమే యాప్ లో కనిపించేలా సవరణ చేయాలని, మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎకరానికి 40 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని తీర్మానించారు. రబి పంటల కొనుగోలు విషయములో వేలి ముద్రకి బదులుగా ఓటీపీ అమలు చేయాలని, వడ్ల కొనుగోలు కేంద్రం తొందరగా ఏర్పాటు చేయాలని తీర్మానించారు. చిన్న సన్నకారు రైతులకు వడ్ల కొనుగోలు విషయములో ట్రాక్టర్ లలో రైస్ మిల్లునకు తరలించేందుకు అనుమతివ్వాలని తీర్మానించారు. ఈ సమావేశంలో బోధన్ పట్టణ వీడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, సంఘ మాజీ అధ్యక్షులు ఉద్మీర్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మనుబాయి వీరబద్ర రావు, మాజీ సీడీసీ ఛైర్మెన్ పోతారెడ్డి, సంఘ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పండిత్ రావు, నీలకంఠ రావు, గ్రామ ప్రజలు సంఘ కార్యదర్శి ఉమాకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో ప్రతీ పేదవాడి ఆకలి తీరింది -

### మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర మార్చ్ 30: గత ఏడాది ఉగాది కానుకగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వి.శ్రీనివాస్ అనే వికలాంగుని కుటుంబం వారి ఇంటికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, సన్న బియ్యంతో భోజనం వండి వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం బువ్వతో సి.ఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. గత ఏడాది నుండి రేషన్ దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణి రేషన్ దుకాణాల ద్వారా నిరంతరాయంగా జరుగుతోందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇంటికి పిలిచి సన్నబియ్యంతో అన్నం వండి అందించిన శ్రీనివాస్ మాధవి దంపతులను వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సిహెచ్ .భాస్కర్, పోశెట్టిగౌడ్, ఖాజా, రవీందర్, వివేక్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ శ్రేయస్సుకోసం శ్రీ మహాలక్ష్మి యాగం......

### -వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 30: శ్రీ లక్ష్మీ అమ్మవారి తిరునక్షత్ర పుట్టినరోజును పురస్కరించుకొని విశ్వ శ్రేయస్సు కోసం శ్రీ మహాలక్ష్మి యాగాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన వివరాలు వెల్లడించారు.

“ఓం నమో శ్రీ వెంకటేశాయ!” నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ కార్యక్రమం జరగనుందని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 1వ తేదీ (బుధవారం) సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కూకట్‌పల్లి శ్రీ చిత్తారమ్మ దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ యాగంలో పాల్గొనే భక్తులు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహాన్ని పొందుతారని, అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి యాగంలో భాగస్వాములు కావాలని వినయపూర్వకంగా ఆహ్వానించారు. యాగానికి విచ్చేసే భక్తులకు వివిధ రకాల ప్రసాదాలను పంపిణీ చేయడంతో పాటు, అమ్మవారి ఆశీస్సులు అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగానికి సంబంధించిన పాంప్లెట్ (పోస్టర్)ను వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నిర్వహణ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా భక్తులందరూ స్వచ్ఛందంగా పాల్గొని సహకరించాలని కోరారు.

# ఆశాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ రాస్తారోకో

సింగరేణి,మార్చి30(విజన్ ఆంధ్ర) : సమస్యల సాధనలో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ఆషాలను నిర్బంధించడం హేయమైన చర్య అని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర అన్నారు. సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ అధ్యక్షతన కారేపల్లి బస్టాండ్ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ రాస్తారోకోను ఉద్దేశించి నరేంద్ర మాట్లాడుతూ...ఆశా వర్కర్స్ చలో హైదరాబాద్ సందర్భంగా అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి ఏ ఒక్క ఆశ వర్కర్ వెళ్లకుండా పోలీస్ స్టేషన్ల వద్ద పోలీసులు నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటున్నట్లు ప్రజాపాలన కిందకు రాదని ప్రజాస్వామికంగా వ్యవహరించడమేనని విమర్శించారు.తనను కలిసేందుకు అనుమతి ఇస్తానని,సమస్యలు వింటానని,పరిష్కరిస్తానని ఎందుకంటే ఇది ప్రజల పాలన అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలు చర్చల్లో పెట్టలేదని వివిధ రంగాల కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపు నివ్వగా అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి అడ్డుకున్నారన్నారు. తాము అడుగుతున్నవి గొంతెమ్మ కోర్కెలు కావని!కనీసమైన హక్కులని అన్నారు.ఆశాల సమస్యలు పరిష్కరించే ఉద్దేశం లేకనే కుటిలత్వం ప్రదర్శిస్తుందని విమర్శించారు. యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల,ఉపాధ్యక్షురాలు జంగ కళ్యాణి,సరస్వతి, చంద్రమ్మ, దేవి,మేదరి కుమారి,పద్మ,భారతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం కేంద్రంగా కొత్త నియోజవర్గం ఏర్పాటు చేయాలి

### - ప్రధానమంత్రి కార్యాలయానికి వినతిపత్రం

అందోల్ /మెదక్ మార్చ్ 30(విజన్ ఆంధ్ర ): మెదక్ జిల్లాలోని అల్లాదుర్గం కేంద్రంగా కొత్త శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘం అధ్యక్షులు కంచరి బ్రహ్మం వినతి పత్రం అందజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో అల్లాదుర్గం సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు అయిందని, దీంతో పరిపాలన పరంగా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం చరిత్రాత్మకంగా, ప్రముఖమైందని కాకతీయుల కాలంలో అభివృద్ధి చెందిన ఈ ప్రాంతం శిల్పకళ వైభవాన్ని ప్రతిబింబిస్తూ శీలం కోటగా ప్రసిద్ధి చెందిందన్నారు.ప్రముఖ దేవాలయాల అయిన రేణుక ఎల్లమ్మ దేవాలయం, వీరభద్ర స్వామి ఆలయం, బేతాళ స్వామి ఆలయాలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలుగా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు.నేషనల్ హైవే 161 రహదారికి అనుకుని ఉండడం వల్ల రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉందని, 379 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూమి విస్తారంగా ఉండటం వల్ల అభివృద్ధికి అనుకూలంగా ఉంటుందన్నారు. సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గంలో జూనియర్ సివిల్ కోర్ట్, సీఐ , పంచాయతీ రాజ్, నీటిపారుదల , ఐసిడిఎస్, ప్రభుత్వం కళాశాలల, గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయని, భౌగోళికంగా అల్లాదుర్గం పరిసరాల మండలాలకు మధ్యలో ఉండి పరిపాలనపరంగా అనువైన ప్రదేశమని ప్రజలకు మెరుగైన సేవలు ప్రజలకు లభిస్తున్నాయన్నారు.అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘం ఆధ్వర్యంలో 2017 నుండి 2024 వరకు ప్రధానమంత్రి కార్యాలయం, భారత ఎన్నికల కమిషన్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని అల్లాదుర్గం కేంద్రంగా టేక్మాల్, రేగోడ్, పెద్ద శంకరంపేట మండలాలను కలుపుకొని అల్లాదుర్గం కేంద్రంగా నూతన అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని, పరిపాలన సౌలభ్యం కోసం ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బస్వరాజ్ పటేల్ పాల్గొన్నారు.

# శ్రీశైలం నిర్వాసితులకు జీవో 98 ప్రకారం ఉద్యోగాలివ్వాలి

## - బీఎస్పీ డిమాండ్



చిన్నంబావి, మార్చి 30: (విజన్ ఆంధ్ర) శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్ట నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని, తక్షణమే జీవో 98ని అమలు చేసి వారికి ఉద్యోగ అవ కాశాలు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మునిస్వామి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న లష్కర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో, దశాబ్దాలుగా పోరాడుతున్న ప్రాజెక్టు నిర్వాసితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. దాదాపు 40 ఏళ్లుగా నిర్వాసితులు తమ హక్కుల కోసం ఎదురుచూస్తున్నారని, సరైన ఉపాధి లేక ఎంతో మంది బాధితులు ఆవేదనతోనే మృత్యువాత పడ్డారని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, జీవో 98 పరిధిలోకి వచ్చే సుమారు 2000 మంది నిర్వాసితులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేసిన మునిస్వామి, ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కళ్యాణ వేదిక వద్ద ఏర్పాట్లు ను పరిశీలించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎస్. సవిత,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి జె ఈ ఓ వి.వీర బ్రహ్మం



ఒంటిమిట్ట, మార్చి 30 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 01 న శ్రీ కోదండ రామ స్వామి వారి కళ్యాణం నకు సంబంధించి కళ్యాణ వేదిక వద్ద శర వేగంగా జరుగు తున్న ఏర్పాట్ల ను మరియు హెలిప్యాడ్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం పరిశీలించారు ఏప్రిల్ 01 న కల్యాణోత్సవం లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించ నున్న నేపథ్యం లో కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు ,ఈ పర్యటన లో సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన,ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెడ్లే ,కమలా పురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,నాయకులు భూపేష్ రెడ్డి,రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పౌరుల హక్కుల పై అవగాహన కార్యక్రమం

చిలుకూరు మార్చి 30:( విజన్ ఆంధ్ర ) మండల కేంద్రం జేజే నగర్ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి పౌరుల యొక్క హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎదుటివారికి ఇబ్బంది అసౌకర్యం కలగకుండా చూసుకుంటూ తమ హక్కులను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల రెవెన్యూ ఆర్ ఐ శ్వేత, జీపివో కవిత, 13వ వార్డ్ సభ్యులు కందుకూరి స్వప్న, సతీష్, సిద్దెల పిచ్చయ్య, గజ్జి ఉపేందర్, బోయిళ్ళ శోభన్, కందాల లచయ్య, కందుకూరి నాగేశ్వరరావు, కాంపాటి హుస్సేన్, ముదిగొండ నాగేంద్ర, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ పేదల సొంతింటి కల సాకారం ప్రభుత్వ సాయం అభినందనీయం

రాష్ట్ర రాజధాని అమరావతి నుండి ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్, హౌసింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది గృహాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మన జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి. కడప లక్ష్మీ నగర్ టిడ్కో కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్.సవిత తోపాటు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఇళ్లు లేని పట్టణ పేదింటి మహిళలకు వారి సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు అభినందనీయం అన్నారు. హౌసింగ్ పథకం కింద వైఎస్ఆర్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాలకు టిడ్కో సంస్థ ద్వారా అభివృద్ధి చేసిందన్నారు. ఈ పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేయడంలో, లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకంలోని అఫోర్డబుల్ హౌసింగ్ ఇన్ పార్ట్నర్షిప్ (టూవూ) పథకం ద్వారాాూ×ణజూ నిర్మించిన +ం3 గృహాల ప్రారంభోత్సవం జరుగుతున్న ఈ శుభ సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం ద్వారా పట్టణ పేదలకు సొంత ఇంటి కలను నిజం చేయడం మన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఏపీ టిడ్కో ద్వారా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) ాూవూ పథకం కింద కడప నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 2,432 +ం3 గృహాలు నిర్మించ బడుతున్నాయి. వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయన్నారు. కడప నగరంలో ఫేస్-1, 2 లలో కలిపి మొత్తంగా 2432 గృహాలకు ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. ఫేస్-1 లో భాగంగా. లక్ష్మీ నగర్ లో మొత్తం 992 గృహాలు నిర్మించడమైనదన్నారు. వీటి నిర్మాణానికి రూ. 78.16 కోట్ల అంచనా వ్యయంమంజూరు కాగా ఫేస్-1, లక్ష్మీ నగర్ లో గృహ నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయన్నారు.

ఫేస్-11 లో భాగంగా.. చలమారెడ్డి పల్లి నగర్లో మొత్తం1,440 నిర్మించబడుతున్నాయి. వీటి నిర్మాణానికి అంచనా వ్యయం రూ. 100.52 కోట్లు. ప్రస్తుతం గృహ నిర్మాణ పనులు సుమారు 80 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను త్వరలో పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు.

ాూ×ణజూ +ూ= గృహాల కోసం ప్రత్యేకంగా (+తీశీబఅఽ ాావజవశ్రీ ావతీజఱఎవ =వంవతీజశీఱతీ) మరియు ాూ (ావఖ్ఘస్త్రవ ఎతీమ్ఞ- ఎవత్ూశ్రీఖత్) ఏర్పాటు చేయబడిందన్నారు. అదేవిధంగా విశాలమైన రహదారులు, వీధి దీపాలు మరియు మురుగు నీటి కాలువల సదుపాయాలు కల్పించబడ్డాయి.

ఈ భవనాలు ఆధునికమైన షియర్ వాల్ టెక్నాలజీ ద్వారా నిర్మించబడినవి. ఇందులో గోడలు అన్నీ RCC కాంక్రీట్ తో నిర్మించ బడ్డాయని,అందువల్ల ఈ గృహాలు అత్యంత నాణ్యతతో,మరియు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా నిర్మించ బడ్డాయన్నారు

ఈ APTIDCO ద్వారా నిర్మించబడిన గృహాలు లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ. ఈ రోజు పేద ప్రజలందరికీ పండుగ రోజు అని, వారి సొంతింటి కల సాకారం అయిన శుభదినం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన “సొంతింటి ఇళ్లు” ఎన్టీఆర్ హౌసింగ్ పథకం పేదల సొంతింటి కలను సాకారం చేసిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే మహత్తరమైన ఘట్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పట్టణ,. ప్రాంత పేద ప్రజలకు లక్షల మందికి పైగా పేదప్రజల సొంతింటి కల సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వం. సంక్షేమానికి మారుపేరుగా నిలిచిందన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ పథకాన్ని పరిపూర్ణ స్థాయికి తీసుకొచ్చి అన్ని వసతులతో రూపుదిద్దుకున్న లబ్ధిదారుల గృహాలకు ఈ రోజు సామూహిక గృహ ప్రవేశాలు చేసే శుభ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓ బృహత్తర కార్యంగా, పండుగ వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభపరిణామం అన్నారు.

అంతకుముందు. జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, ఎమ్మెల్యే. మాధవి రెడ్డి, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, శోభాయమానంగా ముస్తాబైన నూతన గృహాలకు గృహ ప్రవేశాలు చేసి..పలు గృహాల్లోకి వెళ్లి లబ్ధిదారులకు అభినందనలు తెలుపుతూ వారి సొంతింటి కల సాకార సంబరాల్లో పాలుపంచుకున్నారు. .

ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ గండికోట వెంకటసుబ్బయ్య, షేక్ కార్పోరేషన్ చైర్మన్ ముక్తియర్, పాల కొండ్రాయుడు దేవస్థానం చైర్మన్ రెడ్డెయ్య యాదవ్, నగర కమిషనర్ రాకేష్ చంద్రం, ఆర్. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా నాయకులు భూపేష్ రెడ్డి,పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు...

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు 18 మంది ఎంపిక...



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చ్ 30: రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహ గౌడ్, కొమరగౌని వెంకటేష్ గౌడ్, పుట్ట వినయ కుమార్ గౌడ్, బెజగం కేశవులు, లీలానంద్ గౌడ్, గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం గౌడ్, పుట్ట శ్రీకాంత్ గౌడ్, గఫూర్, పవన్ గౌడ్, నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధమని, ఒలంపిక్స్ లోను ప్రాధాన్యతను సంతరించుకున్నదని అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగు లు వేయడం అభినందనీయమని అన్నారు. లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చుమొల్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాంతినగర్ లోని పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్లో స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, (విజన్ ఆంధ్ర) ప్రయివేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించడం జరుగుతుందని... ప్రజలు ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రత్యేక ప్రణాళికల 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాంతినగర్ లోని పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్లో స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. దీనికి మున్సిపల్ చైర్పర్సన్ ముఖ్య అథితిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు చైర్పర్సన్ను కలిసి వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తన వంతుగా ఆశాలకు సహకారం అందిస్తానని చైర్పర్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్

మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రజాల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలతో స్పెషలిస్ట్ వైద్యులతో శిబిరాలను నిర్వహించి వారికి వైద్య సేవలను అందిస్తుందన్నారు. పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రయివేట్కు ధీటుగా ఉందని, ఇక్కడ పరిశుభ్రత, వైద్యుల తీరు బాగుందని కొనియాడారు. డబ్బులున్న వారు

ప్రయివేట్ వైద్యం చేసుకుంటారని.. అదే కూలీ పనులు చేసుకునే వారికి ప్రభుత్వ ఆస్పత్రులే దిక్కని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయివేట్లో లభించే అన్ని రకాల టెస్టులు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ ఓ డాక్టర్ సాధన, స్థానిక కౌన్సిలర్ నజీర్,శ్రీకాంత్ స్పెషలిస్ట్ వైద్యులు సందీప్ కుమార్, దీపక్, ఆస్పత్రి నర్సింగ్ ఆఫీసర్ చంద్రకళ, సీఓ నవీన్ కుమార్, నాయకులు బండారి సతీష్, ,మనోజ్ ,తౌఫిక్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో ఉత్సాహంగా ప్రారంభమైన 'జి.పి.ఎల్–5' క్రికెట్ టోర్నీ

**- విజేతలకు రూ. 20 వేలు, రన్నరప్‌కు రూ. 15 వేల నగదు బహుమతి**

**- టోర్నీని ప్రారంభించిన సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి**



చిన్నంబావి మార్చి24 :(విజన్ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మంగళవారం జి.పి.ఎల్–5 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి ఘనంగా ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా నిరంతరాయంగా సాగుతున్న ఈ క్రీడా పోటీల్లో భాగంగా, ఈ ఏడాది ప్రథమ బహుమతిగా రూ. 20,000 నగదును సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి, ద్వితీయ బహుమతిగా రూ. 15,000ను ఎం. రవికుమార్ సాగర్ అందజేశారు. అలాగే షీల్డ్స్ కోసం డాక్టర్ ఎం. కృష్ణ యాదవ్ రూ. 11,500, మాజీ సర్పంచ్ మావిళ్ళపల్లి చక్రవర్తి రూ. 10,000 విరాళంగా ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని, గెలుపొందిన జట్లకు ఈ నెల 27న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మోహన్, శ్రీరాములు సాగర్, పెద్ద నరసింహ, మక్బుల్ పాషా, మురళీధర్ సాగర్, ఆర్ఎంపీ కృష్ణ యాదవ్, భగవాన్ సాగర్, ప్రవీణ్ సాగర్, సురేందర్ యాదవ్, అల్లం శివడు, కురుమయ్య యాదవ్, చిన్న నరసింహ, గోపాల్ యాదవ్, చిన్న ఉషన్, బాలకృష్ణ, శేఖర్ యాదవ్, చిన్న భాష, చాంద్ పాషా, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సానిటేషన్, వాటర్ సప్లై సిబ్బంది అటెండెన్స్ మరియు హాజరు పట్టికలను పరిశీలించిన..... మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో...మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్..మున్సిపల్ శానిటేషన్,వాటర్ సప్లయ్ సిబ్బంది అటెండెన్స్ ...ను శనివారం ఉదయం 5 గంటలకు స్వయంగా వచ్చి హాజరు పట్టికను పరిశీలించారు. దీంతోపాటే వాటర్ సెక్షన్ లో కూడా హాజరు పట్టికను పరిశీలించి రెగ్యులర్గా విధులకు హాజరుకావాలని సూచించారు. ఎంతమంది విధుల్లో ఉన్నారు ఎంతమంది సెలవుల్లో ఉన్నారు అనే వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష సతీష్ మాట్లాడుతూ... పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సానిటేషన్ కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. వీరితో పాటే వాటర్ సప్లై సిబ్బందిది కూడా అంతే పాత్ర ఉంటుందన్నారు. ఈ కార్మికుల కోసం ప్రతి నెల వేతనాల రూపంలో 78 లక్షల రూపాయలను చెల్లించడం జరుగుతుందన్నారు. అయితే కొందరు మట్టుకు కార్మికులు విధులకు గైర్హాజరు జరుగుతున్నట్లు తన పరిశీలనలో తెలిసిందన్నారు. గతంలో ఎవరు పట్టించుకోని కారణంగా కొందరు ఇష్టారితిన కార్మికులు విధులకు హాజరయ్యే వారన్నారు.అవసరం లేని వారిని వేరేవాటికి సర్దుబాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు నీటిని వృధా చేయకుండా మితంగా వాడుకోవాలని మీకు ఎంత వాటర్ కావాలన్నా అంతా పట్టుకొని తర్వాత ట్యాబ్ బిగించుకోవాలని తద్వారా వేరే వారికి నీరు కింద వస్తున్నందున టాప్ తప్పనిసరిగా బిగించుకోవాలని నీటిని వృధా చేయకూడదని తెలపడం జరిగింది.వీలైనంత త్వర త్వరగా శాలరీలు , పిఎఫ్ డబ్బులను వెంటవెంటనే వారి వారి అకౌంట్లో జమ చేయాలని అధికారులు ఆదేశించడం జరిగింది.శానిటేషన్ కార్మికులకు సంబంధించిన సబ్బులు , డిటర్జెంట్లు , నూనెలు, గ్లౌజులు , ఆప్రాన్లను అతి త్వరలో కౌన్సిల్ తీర్మానం తీసుకొని అందించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.కార్మికులకు ఎక్కడ సమస్య ఉన్న నేరుగా సంప్రదించాలని తెలపడం జరిగింది.కార్మికులకు , ప్రజలకు , అధికారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలియజేయడం జరిగింది.

## జాతీయ పారా అథ్లెటిక్స్ లో స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన తెలంగాణ పారా అథ్లెటిక్స్ అధ్యక్షుడు వి.శేఖర్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 30 విజన్ ఆంధ్ర : జాతీయ పారా అట్లాంటిక్స్ లో స్వర్ణ పథకాలు సాధించిన క్రీడాకారులను తెలంగాణ పారా అట్లాంటిక్స్ అధ్యక్షుడు వి. శేఖర్ నాయక్ అభినందించారు. భువనేశ్వర్‌లో జరిగిన 24వ జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకాలు సాధించిన జీవన్‌జీ దీప్తి , బనోతు అకిర నందన్, అదేవిధంగా ఆసియా యూత్ పారా గేమ్స్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్నందుకు అకిరకు కూడా ఆయన అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి క్రీడల్లో మరిన్ని పథకాలు సాధించి దేశానికి,రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఆశ కార్యకర్తలు అక్రమ అరెస్ట్

ముధోల్:మార్చ్ 30:విజన్ ఆంధ్ర : రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా జాతీయ రహదారుల బంద్ పిలుపు మేరకు ధర్నాను ఆశా కార్యకర్తలు పూనుకున్నారు.దీంతో సోమవారం మండల కేంద్రంలోని ఆశ కార్యకర్తలను ఎస్సై బిట్ల పెర్సిస్ వేకువజామున ఇండ్లలోకి వెళ్లి ముందస్తుగా అరెస్ట్ చేసే పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ. పోలీసుల అక్రమ అరెస్టులు సరికావని అగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశా కార్యకర్తల రూ.18వేల జీతం పెంచుతామని నమ్మబలికారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ గడుపుతున్నామని పేర్కొన్నారు.తమ న్యాయపరమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల వచ్చే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ తీరును మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు బి విజయలక్ష్మి, కే లక్ష్మి,గంగామణి, పుష్పలత, స్రవంతి, సుజాత,రాధా, సరస్వతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంకమిటీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి30 మార్చి : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల సోమవారం సమీకృత జిల్లాకార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో యువతకి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని అన్నారు. టీజీ – ఐ పాస్ లో ద్వారా వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి పెట్టుకున్న దరఖాస్తులను సంబందించిన శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆయా పరిశ్రమలు స్థాపించడానికి అవుసరమైన మౌలిక వసతులు శాఖల వారిగా క్షేత్రస్థాయిలో వెరిఫై చెయ్యాలని అన్నారు. గతంలో పరిశ్రమ స్థాపన కోసం దరఖాస్తు చేసుకొని ప్రస్తుతం పరిశ్రమల స్థాపనకు సుముఖంగా లేనియెడలఅట్టిదరఖాస్తులను తొలగించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, డిటిసిపిఓ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, రవాణా, లీడ్ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పట్ల రాజీపడొద్దు..

**- వివక్షను సహించొద్దు!"**

**- తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్**



పెన్ పహాడ్, మార్చి 30( విజన్ ఆంధ్ర ) : "రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులే సామాన్యుడికి అసలైన ఆయుధాలు. సమాజంలో ఏ ఒక్కరూ వివక్షకు గురికాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం" అని మండల తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామ పంచాయతీలో రెవెన్యూ,పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 'పౌర హక్కుల దినోత్సవం' అత్యంత చైతన్యవంతంగా జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. అస్పృశ్యత అనేది చట్టరీత్యా నేరమే కాకుండా మానవత్వానికి మచ్చ అని, దానిని తరిమికొట్టినప్పుడే నిజమైన సామాజిక వికాసం సాధ్యమని స్పష్టం చేశారు. ఎస్సై కాస్తల గోపికృష్ణ మాట్లాడుతూ.. చట్టం ముందు అందరూ సమానులేనని, ఎక్కడైనా పౌర హక్కులకు భంగం వాటిల్లితే బాధితులు ధైర్యంగా ముందుకు రావాలని, పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సర్పంచ్ వలపట్ల సైదమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు, రాపిడో కెప్టెన్లకు సీపీ దిశానిర్దేశం

**- ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసా పత్రాల అందజేత.**

**అవగాహన, నిబంధనల పాటించుటతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్.**

**అరైవ్ - అలైవ్' మూడవ దశ లో భాగంగా అవగాహనా సదస్సు.**

**కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 30 (విజన్ ఆంధ్ర) : కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.సోమవారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో, ఆటో డ్రైవర్లు మరియు రాపిడో కెప్టెన్ల కోసం స్థానిక అస్త్ర కన్వెన్షన్ హాలునందు ఏర్పాటు చేసిన 'అరైవ్ – అలైవ్' మూడవ దశ అవగాహనా కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడారు...మానవ తప్పిదాలే శాపం, గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అజాగ్రత్తల వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు.

బాధితుల్లో పురుషులే ఎక్కువ ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులే ఉండటం గమనార్హమని, ఒక వ్యక్తి మరణం ఆ కుటుంబం మొత్తాన్ని వీధిన పడేస్తుందని గుర్తు చేశారు.

బ్లాక్ స్పాట్లపై నిఘా కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల మరియు చొప్పదండి వెళ్లే రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని.. అక్కడ ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా హుజురాబాద్ లింగాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఇప్పటికే సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్, ప్రతి డ్రైవర్ పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని అలవరచుకోవాలని సూచించారు.

సి పి ఆర్ పై అవగాహన, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లోకేష్ బృందం ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడే సిపిఆర్ విధానంపై డ్రైవర్లకు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు.

రహవీర్ పథకం, ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. హిట్ అండ్ రన్ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి 'రహవీర్' పథకం కింద ప్రభుత్వం రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణతో పాటు, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి , ఇన్స్పెక్టర్లు సంజీవ్ , కుమారస్వామి , కిరణ్ కుమార్ , మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ లోకేష్, రాపిడో అసోసియేట్ మేనేజర్ దుర్గా రావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కారోబార్ల అంశంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నాం

**- 51జీవోను ప్రభుత్వం రద్దు చేయాలి.. గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలి**

**- కారోబార్ల సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీధర్ యాదవ్**



కుకునూరుపల్లి, మార్చి 30, విజన్ ఆంధ్ర : నిత్యం ప్రజల మధ్య ఉంటు కారోబార్లు చాలి చాలని జీతాలతో గ్రామాల్లో 24గంటలు ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారని కారోబార్ల సంఘం నాయకులు మేకల శ్రీధర్ యాదవ్ అన్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామానికి వచ్చేసరికే అన్ని పనులు చేసి పెడుతున్నామని, సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించడం, వీధి దీపాలు వేయించడం, డ్రైనేజితో పాటు శుభ, అశుభ కార్యక్రమాలైన వాళ్ళ ఇల్ల వద్ద పరిశుభ్రంగా ఉంచడం, పన్నుల వసూలు, నల్ల బావి, బోరు మోటార్లు కాలిపోతే బాగు చేయించడం తదితర పనుల్లో కారోబార్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యదర్శి, సర్పంచ్ తో పాటు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుంటారు. ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంలో తమ పాత్ర కీలకమన్నారు. అయితే గత ప్రభుత్వం పెన్ను పట్టి రికార్డు లు రాయవలసిన కారోబార్లతో మల్టి పర్పస్ విధానంతో అన్ని పనులు వారే చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఏ ప్రభుత్వఉ ఉద్యోగికి లేని నిబంధనలు వీళ్లకు వర్తింపచేయడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న రెగ్యులర్ కాక ఎంతోమంది రిటైర్మెంట్ అయిపోతు తక్కువ వేతనాలతో జీవితం కొనసాగిస్తున్న కారోబార్లకు ప్రజా ప్రభుత్వం, మంత్రి సీతక్క ఇటీవలే అసెంబ్లీ లో చేసిన ప్రకటన వీళ్ళ జీవితాల్లో కొత్త ఆశలు చిగురించే విధంగా చేసిందన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు దాదాపుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4337కారోబార్లు ఉన్నారని, తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక అప్పటి ప్రభుత్వం 51జీవో తో రికార్డు రాయవలసిన మమ్మల్ని మల్టీ పర్పస్ విధానంలోకి మార్చారన్నారు . దానితో కారోబార్లకు పెనం మీద నుండి పోయిలో పడ్డ పరిస్థితి అయిందన్నారు. అప్పటి నుండి ఎన్నో వినతిపత్రాలు, విజ్ఞప్తులు, మెమోరాండం లు, ధర్నాలు, నిరసనలు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రసంగిస్తు కారోబార్ల క్రమబద్దీకరణ, జీతాలు పెంపు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పడంతో కారోబార్లకు కొంత ఉపశమనం కల్గిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా నాలుగు వేల పై చిలుకు ఉన్న కారోబార్లకు ప్రభుత్వం నెల నెల ఇచ్చే జీతం 9500రూపాయలు మాత్రమేనని, అది కూడా సరియైన సమయంలో అందకపోవడంతో కారోబార్లు అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కారోబార్ల పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకొని వారిని మల్టీ పర్పస్ విధానం నుండి విముక్తి చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం కారోబార్ల విషయంలో సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## లినూతన గృహప్రవేశంలో పాల్గొన్న భైర్ ఖాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రాఘవేందర్ రావు

కేశంపేట మర్చి 30(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని భైర్ ఖాన్ పల్లి గ్రామ వార్డు మెంబర్ కుమ్మరీ వసంత వెంకటేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రాఘవేంద్రర్ రావు మరియు యుత్ కాంగ్రెస్ కేశంపేట మండల ఉపాధ్యక్షులు మల్తుంకర్ అఖిల్. కుమ్మరీ రాఘవేందర్. విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ భాస్కర్ నాయక్ ప్రతంలో పాల్గొని వసంత వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు

## కేసీఆర్, కేటీఆర్‌లను కూతురు వివాహంకు ఆహ్వానించిన దుర్గం చిన్నయ్య





బెల్లంపల్లి మార్చి 30 విజన్ఆంధ్ర : బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య్య వివాహం సందర్బంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎన్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కే చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే . టి రామరావు ని కలిసి, ఏప్రిల్ 12న జరగనున్న తమ కుమార్తె వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెస్సార్ ఫౌండేషన్ చైర్మన్ మారేపల్లి మహతీ



మహబూబ్ నగర్ రూరల్ మార్చి 30 : మహబూబ్ నగర్ నియోజకవర్గం హన్వాడ మండలం కేంద్రానికి చెందిన అశంగారి చెన్నయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెఆర్ ఫౌండేషన్ చైర్మన్ మారేపల్లి మహతీ ఎమ్యెమెల్యే న్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలిపి ఫౌండేషన్ తరుపున 10,000/- వెల రూపాయలను అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి మహేందర్, హన్వాడ సర్పంచ్ సుధాకర్, మాజీ సర్పంచ్ సత్యం, ఉప సర్పంచ్ అంజమ్మ రాములు, గ్రామ అధ్యక్షుడు ఎ. శ్రీనివాసులు,దాసరి వెంకటయ్య, వార్డు నెంబర్స్ కృష్ణ గౌడ్, బత్తుల శ్రీను, బాల కృష్ణయ్య, మెట్టు ఆంజనేయులు, చంద్రశేఖర్ గౌడ్, బొక్కి రాములు, + యాదయ్య, నాగన్న, జంబులయ్య, కేశవులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కుడి జల విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్తు ఉత్పత్తిని ఆపాలని (నేడు) నిరసన కార్యక్రమం

అచ్చంపేట మార్చి 30 (విజన్ ఆంధ్ర) : శ్రీశైలం కుడి జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ ఆంధ్రకు తరలించడంతో తెలంగాణలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంతానికి తాగునీటికి సాగునీటికి ఆటకం ఏర్పడుతున్న సందర్భంలో ( నేడు )మంగళవారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో రైతులు ప్రజలతో శ్రీశైలం డ్యాం (బ్రహ్మగిరి )వద్ద ఉదయం 11 గంటలకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు శ్రీశైలం గుడి జల విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తాగునీరు సాగునీటికి ఆటకం ఏర్పడుతుందని విషయం దృష్టిలో పెట్టుకొని ఏపీ జెన్కో ఉన్నతాధికారులకు గతంలో విన్నవించడం జరిగిందన్నారు మళ్లీ విద్యుత్ ఉత్పత్తి కొనసాగించడంతో రైతులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని విద్యుత్ ఉత్పత్తిని వెంటనే ఆపాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు





## టంకరలో ఎన్టీఆర్ మహిళ కళాశాల విద్యార్థినీల వేసవి కాలం ఎన్ఎస్ఎస్ శిబిరం

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 30 విజన్ ఆంధ్ర :ఎన్టీఆర్ గవర్నమెంటు మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినీ లో వేసవి కాలం ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 3 ల ఆధ్వర్యంలో హన్వాడా మండలం టంకర గ్రామంలో కొనసాగుతోంది. ఈ క్యాంప్ ఈనెల 28 నుంచి ఏప్రిల్ 3 వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా పెద్దపలుగు తండా గ్రామాలలో ఈ శిబిరం రెండవ రోజులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పిచ్చిమొక్కలను, చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యం. వెంకటేష్, పంచాయత్ కార్యదర్శి బి నరేష్ లు పాల్గొన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా అక్షరాస్యత, బాలకార్మికుల నిర్మూలన, పాఠశాల డ్రాప్ అవుట్స్, ప్లాస్టిక్ వాడకూడదని, ఇంటింటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంకుడు గుంతలు నిర్మించాలని, ఫ్రైడే -డ్రై డే పాటించాలని , తడిచెత్త-పొడిచెత్త సేకరణ మరియు ప్రభుత్వ పథకాలు మరియు కొన్ని సామాజిక అంశాలపై సమాచారాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాశీమ్ అధికారులు కలమ్మ, డాక్టర్.ఎన్. మార్కండేయ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ నిర్మాణానికి భూమి పూజ

గంభీరావుపేట మార్చి 30 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం రోజున మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి పదో వార్డులో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మార్కెట్ నిర్మాణానికిఉపాధి హామీ నిధులు రూ. 10 లక్షలు, గ్రామపంచాయతీ నిధులు రూ. 5 లక్షలు. మొత్తం15 లక్షల రూపాయలతో కూరగాయల సముదాయ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, మార్కెట్ నిర్మాణం త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, ఏపీ అరుణ, వార్డు సభ్యులు అక్క పల్లి లతా బాలయ్య, సుశాంతిక నిశాంత్, వరలక్ష్మి, బండి శ్రీమతి, ఏగదండి స్వామి, కరువారి శంకర్, చిలుక ప్రశాంత్, గ్యార దేవరాజ్, కాంగ్రెస్ నాయకులు బంగ్లా రాజు గౌడ్, ఎల్ల బాలకృష్ణ, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, గౌరీ శంకర్, టేకుమల్ల ప్రవీణ్, లక్కం నాంపల్లి, తిరుపతి గౌడ్, చందు గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులలో తల్లిదండ్రులను తమ పిల్లలపై జాగ్రత్తగా ఉండాలి

### సేఫ్టీ అనుమతి లేకుండా ఈతకు వెళ్లకూడదు

### మర్కుక్ ఎస్సై దామోదర్

మర్కుక్, మార్చి 30 (విజన్ ఆంధ్ర): వేసవి సెలవులలో తల్లిదండ్రులను తమ పిల్లలపై జాగ్రత్తగా ఉండాలని పిల్లలు సరదా కోసం కుంటలలో, చెరువులలో, కెనాల్లోకి, ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని వారు ఏక్కడికి వెళ్లిన వరిపట్లా నిఘా ఉంచాలన ఎస్సై దామోదర్ అన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా మర్కుక్ మండల పరిదిలోని కొండపోచమ్మ సాగర్ లో గాని, సాగర్ నుండి వెళ్లే కెనాల్లో హోని ఎవరు కూడా స్విమ్మింగ్ చేయరాదని చేసిన వారి పైన చట్టరీత్యా చర్య తీసుకుంటామని మర్కుక్ ఎస్సై దామోదర్ తెలిపారు.

# హుస్నాబాద్ బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### బస్టాండ్ ఆధునీకరణ పేరుతో రెండు కోట్లు ఖర్చు పెట్టారు కనీసం ఫ్యాన్లు కూడా తిరగడం లేదు

### బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్ లో ప్రయాణికులు తరచూ దొంగతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని,బస్టాండ్ లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల అనేకసార్లు ప్రయాణికులు దగ్గర ఉన్న సెల్ ఫోన్లు,పర్సులు,ఇతర బ్యాగులు దొంగతనానికి గురి కావడం జరిగిందని టిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో కంట్రోలర్ కు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. గతంలో కూడా అనేకమార్లు దొంగతనాలు జరిగాయని, ఇప్పటివరకు కూడా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఈ సొంత నియోజకవర్గంలో కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బస్టాండ్ లో ప్రయాణికులు దొంగతనాలతో ఇబ్బందులకు గురవుతున్నారని,ప్రయాణికులు బస్సు ఎక్కే క్రమంలో దొంగతనాలు జరగడం బాధాకరమన్నారు. బస్టాండ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు వారికి భద్రత కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బస్టాండ్ లో ఆధునీకీకరణ పేరుతో రెండు కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెట్టి పాత రేకులకు పూత పూసినట్టు చేసి బస్టాండ్ ప్రాంగణాన్ని నూతనంగా



నిర్మించినట్టు హంగులు హార్భాటాలు చేయడం తప్ప కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని,బస్టాండ్ లో కనీసం ఫ్యాన్లు తిరిగే పరిస్థితి కూడా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత బాధ్యతను తీసుకున్నమని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణ మాత్రం శూన్యం కనపడుతుందని,బస్టాండ్ లో దొంగతనాలు అరికట్టడం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ,బస్టాండ్ ప్రాంగణంలో సెక్యూరిటీని పెంచాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాస శ్రీనివాస్, బొజ్జ హరీష్, సూరంపల్లి పరశురాములు,కందుకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ చాటాలి

### - జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.క్రిష్ణయ్య

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 30 : కరాటే మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు మరింత ప్రతిభ చాటాలని జీకే మాస్టర్ షోటోకాన్ కరాటేడూ ఆల్ ఇండియా చీఫ్ జి.క్రిష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల ఆవరణలో జీకే మాస్టర్ షోటోకాన్ జిల్లా అధ్యక్షులు , సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జి.క్రిష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్సు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. చిన్నారులు కరాటే శిక్షణ తీసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ , క్రీడల్లో రాణించాలని కోరారు. ముఖ్యంగా బాలికలు కరాటే శిక్షణ తీసుకుంటుండడం సంతోషంగా ఉందన్నారు. కరాటే మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ కరాటే బెల్టు



గ్రేడింగ్ పరీక్షలో 90 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. 25 మంది విద్యార్థులు ఎల్లో బెల్టులు, 20 మంది విద్యార్థులు ఆరెంజ్ బెల్టులు, మరో 20 మంది విద్యార్థులు బ్లూ బెల్ట్ లు, 15 మంది విద్యార్థులు మెరూన్ బెల్టులు ,10 మంది విద్యార్థులు బ్రౌన్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే విద్యార్థిని నారాయణమ్మ, కరాటే బ్లాక్ బెల్ట్ విద్యార్థులు దామోదర్, పవన్, మహిమాన్విత, బెనడిక్, పర్ష, రిష్విత్, కళ్యాణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ప్రారంభం...

బోధన్, మార్చి 30 (విజన్ ఆంధ్ర) పి.ఎం. శ్రీ కేంద్రీయ విద్యాలయం బోధన్ లో 2026-27 విద్యా సంవత్సరానికి కొత్త అడ్మిషన్ల కోసం నమోదు ప్రక్రియ మార్చి 20, 2026 నుంచి ప్రారంభమైందని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. మొదటి తరగతి అడ్మిషన్ల కోసం ఆన్లైన్ నమోదు విధానం అమలులో ఉందన్నారు. తల్లిదండ్రులు అధికారిక వెబ్ సైట్ హ్ట్ట్జూం:// ఖ్సఎఙంంఙశీఅ.ఎజం.స్త్రశీజ.ఱఅ/ఎతీవవఅ/ఎజం-శ్రీఱర్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల గడువు ఏప్రిల్ 2, 2026 వరకు ఉందన్నారు. మూడవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు అడ్మిషన్లు ఆఫ్లైన్ విధానంలో పాఠశాలలోనే జరుగుతాయని పేర్కొన్నారు. ఈ తరగతుల కోసం మార్చి 20 నుండి ఏప్రిల్ 2, 2026 వరకు నమోదు ఫారాలు అందుబాటులో ఉంటాయని సూచించారు. ఇక రెండవ తరగతి, ఆరవ నుండి తొమ్మిదవ తరగతుల వరకు (జశ్రీఖంంవం 2, 6, 7, 8, 9) ఆఫ్లైన్ నమోదు ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 8, 2026 వరకు నిర్వహించబడుతుందని, ఈ తరగతులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు పాఠశాలలో పొందవచ్చని తెలిపారు. నమోదు సమయం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఉంటుందని,తల్లిదండ్రులు పై పేర్కొన్న సమయాలలో పాఠశాల కార్యాలయానికి వచ్చి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

## పారుపల్లి లో నూతన రోడ్ల నిర్మాణానికి ప్రారంభం

ముత్తారం,మార్చి 30(విజన్ ఆంధ్ర) ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో,గ్రామంలో పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని 2,3వ వార్డుల్లో సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,జిల్లా కార్యదర్శి అంబటి చెంద్రమోగిలి, మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,పిఎసిఎస్ చైర్మన్ యాదగిరిరావు,సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్,ఉప సర్పంచ్ బోడ శ్యామల, యూత్ అధ్యక్షుడు కరుపాకల శ్రీకాంత్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో -ఐస్ క్రీం' నిషేధ విప్లవం

నిర్మల్. మార్చ్ 30. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లాలోని గ్రామాల్లో గత రెండు రోజులుగా ఐస్ క్రీముల్లో గంజాయి, డ్రగ్స్ కలిపి అమ్ముతున్నారని వదంతులు వ్యాపించడంతో పిల్లల ఆరోగ్యరిత్యా లక్ష్మణచంద మండలంలోని రాచాపూర్, మల్లాపూర్, మాచాపూర్, పీచర తదితర గ్రామాల్లోని సర్పంచ్ ల ఆధ్వర్యంలోని పాలకవర్గాలు ఐస్ క్రీమ్ బండ్లను నిషేదిస్తూ ఒకరి తర్వాత ఒకరు తీర్మాణాలు చేయడంతో ఐస్ క్రీమ్ వ్యాపారుల జీవనోపాది ప్రశ్నర్థకంగా మారింది.



## మున్సిపల్ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఫోటో ఏర్పాటు చేయాలి... బీజేపీ నాయకులు..

బోధన్, మార్చి 30(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ఫోటో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ను బీజేపీ నాయకులు సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలో దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుల అభ్యర్థనను పరిశీలించిన మున్సిపల్ అధికారులు, కమిషనర్ కార్యాలయంలో ప్రధానమంత్రి ఫోటోను ఏర్పాటు చేశారు. ఫోటో ఏర్పాటు చేయడంపై నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ కార్యాలయాల్లో దేశ నాయకుల సేవలను గుర్తుచేసే విధంగా ఇలాంటి చర్యలు చేపట్టడం మంచి సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు బాలరాజు, పవన్, బీసీ మోర్చా అధ్యక్షులు గంగాధర్ లు ఉన్నారు.

## లింగాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ధర్మారెడ్డి...

### సభ్యులకు సేవలు.. 30 లక్షల నిలువ...

తొలిప్రభ ,మానకొండూర్ హొలింగాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గూడ ధర్మారెడ్డిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ధర్మారెడ్డి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం 8 సంవత్సరాలు పూర్తి చేసుకుందని 255 మంది సభ్యులు సంఘంలో ఉన్నారని, 30 లక్షల రూపాయల వరకు సంఘం లో నిల్వ ఉన్నాయని, సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సంఘం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అధ్యక్షులుగా కూడా ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్నారపు రాజిరెడ్డి, కొంతమంది పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు ధర్మారెడ్డి తెలిపారు. తమ నియాగమకానికి కృషి చేసిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగోజిపేట లో రూ.10 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చౌటకూర్ మార్చి 30( విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా చౌట్కూర్ మండలం గంగోజిపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ నవనీత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్ల నిర్మాణంతో వర్షాకాలంలో బురద, ఇతర ఇబ్బందుల నుండి గ్రామస్తులకు ఉపశమనం కలుగుతుంది. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నమండల అధ్యక్షులు నత్తి దశరథ్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యమైన రోడ్లు వేస్తామని వారు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. నేడు మండలంలోని గంగోజీపేట గ్రామములో ఎన్ ఆర్జీ ఎస్ ఫౌండ్ కింద శ్రీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గ్రామానికి 10



లక్షల రూపాయలను మంజూరు చేయగా గ్రామంలోని సిసి రోడ్డు పనులను ఈరోజు ప్రారంభోత్సవం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చౌట్కూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, గంగోజీపేట సర్పంచ్ సునీత అశోక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ బాల గౌడ్ యూత్ అధ్యక్షులు శ్రావణ్, గ్రామ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కోసం కేటాయించిన భూమి కబ్జా



### - చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు ఫిర్యాదు

దౌల్తాబాద్, మార్చ్ 30(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని ముబారాస్పూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలం కబ్జాకు గురవుతున్నదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై గ్రామ మాజీ సర్పంచ్ యాదగిరి సోమవారం ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రీని ఫిర్యాదు చేశారు. గ్రామ కంఠం పరిధిలో అంగన్వాడి కేంద్రం నిర్మించేందుకు ప్రభుత్వం కొంత భూమిని కేటాయించింది. అయితే ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు ఆ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల గ్రామంలోని చిన్నారులకు అందాల్సిన సదుపాయాలు ఆలస్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రం గ్రామంలోని పిల్లల పోషణ, ప్రాథమిక విద్యాభివృద్ధికి కీలకమని, ఇలాంటి ప్రజా ప్రయోజనాలకు కేటాయించిన భూములు కబ్జాకు గురికాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని యాదగిరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రీ స్పందిస్తూ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయనతో పాటు కోట శ్రీనివాస్,చింతకింది కర్ణాకర్, యాదగిరి,చిన్న శ్రీనివాస్,రాజు,పులి కిరణ్, స్వామి,ధార స్వామి,స్వామి,పులి రాజు తదితరులున్నారు.

## ముందస్తు అరెస్టులు అన్యాయం...



బోధన్, మార్చి 30(విజన్ ఆంధ్ర) : మాజీ సర్పంచ్ ల పదవీ కాలం ముగిసి రెండున్నర సంవత్సరాలు గడిచిన పెండింగ్ బిల్లులు చెల్లించకుండా మాటి,మాటికి అరెస్ట్ చేయడం అన్యాయమని మాజీ సర్పంచ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్ లకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించక పోగా ఈ అరెస్ట్ లు చేయడం చాలా దురదృష్టమన్నారు.
ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించక పోతే అసెంబ్లీ ముట్టడే కాకా తీవ్ర మైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్లు సిర్ప సుదర్శన్, నానా పటేల్, కోర్వ గంగాధర్, తారాచంద్, గంగారాం లు ఉన్నారు.

# మొలంగూర్ గ్రామంలో గుప్త నిధుల తవ్వకాలు భయాందోళన గ్రామస్తులు..

### నరబలి కూడా ఇస్తామని ముఠా సభ్యుల వాగ్దానం.

### ముఠా సభ్యులను గుర్తించి, గ్రామస్తుల భయాందోళన తొలగించాలి...

### మాజీ ఎంపిటిసి రాజు..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 30) : మొలంగూర్ గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారని, గుప్త నిధుల తవ్వకాలముట నరబలి కూడ ఇస్తామన్న మాట గ్రామస్తుల చెవిలో పడడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని గ్రామ మాజీ ఎంపీటీసీ వావిలాల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, మొలంగూర్ గ్రామంలో గల దూద్ బావి ఖిలా సమీపంలో గుప్త నిధుల తవ్వకాలు చేపట్టిన ప్రదేశంలో గ్రామస్తులతో కలిసి మాజీ ఎంపీటీసీ వావిలాల రాజు క్షేత్రస్థాయి గుప్తనిధుల తవ్వకాలను పరిశీలించి మాట్లాడారు. మొలగూర్ గ్రామానికి 1400 సంవత్సరం నుండి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, కాకతీయ, నైజాం కాలంలో కూడా కాకతీయ రాజులు మొలంగూర్ గ్రామంలో గల ఖిల్లా పైన, నాటి పాలన సమయంలో స్థావరం ఏర్పరచుకొని, ఇక్కడ కొన్ని రోజులు ఉండి పాలన కొనసాగించినట్టు నేటికీ ఆనవాళ్లు గ్రామంలో ఉన్నాయని, కొంతమంది గుప్త నిధుల తవ్వకాల కోసం ముఠగా ఏర్పడి గ్రామంలో గుప్త నిధులు తవ్వకాలు చేపట్టడం జరుగుతుందని, గతంలో ఖిల్లా పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు చేపట్టిన పోలీసులు చట్టపరంగా న్యాయపరంగా శాఖ పరంగా కేసులు నమోదు చేసి గస్తీలు నిర్వహించేవారు అని, ప్రస్తుత ఉన్న ఫ్రెండ్లీ పోలీస్ లో మొలంగూర్ గ్రామంలో గస్తీ కరువడంతో, ముఠాగా ఏర్పడి గ్రామంలో మార్చ్ 24వ తేదీన రెండు కార్లు వచ్చి గుట్ట సమీపంలోని ఓ ప్రదేశంలో ఉండడం గ్రామస్తులందరూ గమనించారని, ఇట్టి సమాచారాన్ని, గ్రామ సర్పంచు పూదరి రాజు, కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి కి కూడా సమాచారం అందించగా ఎస్సై శేఖర్ రెడ్డి తన సిబ్బందితో వచ్చి తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మార్చ్ 25న ఉదయము గ్రామ సర్పంచ్ రాజు కొంతమంది. గ్రామస్తులు సమాచారం అందించగా, సర్పంచ్ రాజు యువకులతో కలిసి, మొలంగూర్ ఖిల్లా లో దూద్ బావికి వెళ్లే దారి పక్కన గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు సొరంగం కనిపించడంతో, కేశపట్నం పోలీసులకు సమాచారం అందించారని, పోలీసులు, జిల్లా పురావస్తు శాఖ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన తనిఖీలు నిర్వహించి, గుప్త నిధుల తవ్వకాలు జరిగినట్లు గుర్తించారని, గ్రామంలో గుప్త నిధులు తబకాలు చేపట్టే ముఠ సభ్యులు నరబలి నరబలి ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు గ్రామంలో చర్చ జరుగుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి, మొలంగూర్ గ్రామంలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి గుప్తనిధుల ముఠాను గుర్తించి, భయాందోళనలో ఉన్న గ్రామస్తులకు అండగా నిలిచి, గ్రామస్తుల భయాందోళన తొలగించాలని కోరుచున్నాము. నిర్లక్ష్యం చేస్తే గ్రామస్తులు అందరం ఏకమై అన్నలు చేస్తామని రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రాజు, గుడాటి పల్లె గ్రామ ఉపసర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్, తుమ్మ వెంకటపతి, సీనియర్ న్యాయవాది మోరే శ్రీనివాస్, గ్రామస్తులు కలీం, రమేష్, గణేష్, యూసుఫ్, సమ్మయ్య, తోపాటు యువకులు, తదితరులు ఉన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ ను సత్కరించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి...

బోధన్, మార్చి 30(విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మ శరత్ రెడ్డిలను నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. సోమవారం పట్టణంలోని చైర్ పర్సన్ నివాసంలో చైర్ పర్సన్ దంపతులను డీసీసీ ప్రధాన కార్యదర్శి మర్యాద పూర్వకంగా కలిశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గా నియమించేందుకు సహకరించిన సందర్భంగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి లను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రకరణ్, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కొల్లమద్ది మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు ముందస్తు అరెస్ట్..

గంభీరావుపేట మార్చి 30 (విజన్ ఆంధ్ర)మాజీ సర్పంచుల కు రావలసిన పెండింగ్ బిల్లుల విషయంలో సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలం నుంచి కొల్లమద్ది మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు వెళ్తున్నారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

## తాగునీటి సమస్యలతో ఇబ్బందులు... అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



రాయికల్, మార్చి 30 (విజన్ ఆంధ్ర): పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికుడు పాలేపు బాలరాజు జగిత్యాల జిల్లా కలెక్టర్ సమదాయ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో విన్నవించారు. కాలనీలో తాగునీటి బావి అసంపూర్తిగా ఉండటంతో పాటు చుట్టూ గడ్డి,చెత్త పెరిగి నీరు కలుషితమవుతోందని ఆరోపించారు. బావిలో బల్లులు,కప్పలు చనిపోతుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా మోటార్లు తరచూ పాడవుతున్నప్పటికీ మరమ్మతులు చేయడం లేదని,పలుమార్లు వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులకు తెలిపినా స్పందన లేదని ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## పాడి పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సినేషన్

దౌల్తాబాద్, మార్చ్ 30(విజన్ ఆంధ్ర) : సూరంపల్లి గ్రామంలో పాడి పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఎఫ్ఎండీ వ్యాక్సినేషన్ క్యాంపును సోమవారం నిర్వహించి టీకాలు వేశారు.పశువుల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించేందుకు ఈ వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. పశుసంవర్ధక శాఖ సూచనల మేరకు ప్రతి పాడి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య సంరక్షణలో నిర్లక్ష్యం వహించకూడదని వెటర్నరీ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది నర్సింలు, సమ్మయ్య పాల్గొన్నారు.

## ఐజ పట్టణ పలు సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ప్రజాసంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు

అలంపూర్ మార్చి 30( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ అఖిలపక్ష కమిటీ,ప్రజాసంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఐజ పట్టణంలోని 30 పడకల ఆసుపత్రి, సామూహిక మార్కెట్ సముదాయమును, పట్టణంలోని మిగతా సమస్యలను తీర్చాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నాయకులం గత 3 సంవత్సరాల నుండి నేటి వరకు ఐజ పట్టణంలో ప్రధాన సమస్యలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నామని, అయినా ప్రభుత్వం నుండి పాలకుల నుండి ఎలాంటి స్పందన లేదు. మళ్లీ ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువస్తున్నామని అన్నారు. కనక మానవతా దృక్పథంతో మీకున్న అధికారంతో పట్టణ సమస్యలను పరిష్కరించాలని కోరారు ఐజ మున్సిపాలిటీ కేంద్రం రోజురోజుకు జనాభా పరంగా, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతూనే ఉంది. అయితే పట్టణ అభివృద్ధిలో వెనకబడి ఉందని చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఐజ పట్టణ కొత్త బస్టాండ్ ప్రాంతం వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్న సిసి రోడ్డు కరివై ఉన్నదని అన్నారు. అలాగే ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించారు. ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేక రోగులు ప్రైవేటు దావకానలకు వెళ్లి వేలకు వేల రూపాయలు చెల్లించి రావాల్సివస్తుంది. అలాగే పట్టణంలో బస్తీ దావకానలను నిర్మించారు. వాటిని



ప్రారంభించలేదు. అలాగే ఐజ అంబేద్కర్ విగ్రహం సర్కిల్ లో ముందున్న సామూహిక మార్కెట్ సముదాయాన్ని గత ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించారు. కానీ అది ఇంత వరకు ప్రజలకు వినియోగములో లేదని మీకు మళ్లీ ఒకసారి గుర్తు చేస్తున్నాం. కనుక ఈ సమస్యలపై మీరు వెంటనే స్పందించి సకాలంలో వీటన్నిటిని కూడా ప్రజలకు వినియోగంలోకి తీసుకొస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఐజ ఆంజనేయులు, ఎస్పీ హనుమంతు, ఐజ మున్సిపల్ కౌన్సిలర్ యోగేంధర్, కాంగ్రెస్ నాయకులు మైనర్ బాబు, ఉప్పల దేవన్న, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, గాజుల వెంకటేష్, భాస్కర్ భీమ్ ఆర్మీ నాయకులు మాచర్ల ప్రకాష్, బీఎస్పీ నాయకులు, ఎస్ రాజు, మోజెస్, పచ్చర్ల రాజు, కొత్తపల్లి జమ్మన్న, విశ్రాంత ఉద్యోగులు ప్రభాకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే- చెరవును తలపిస్తున్న చంద్రాయన్ పల్లి కాలనీ

**- డ్రైనేజీ సరిగా లేక ఇండ్లలో చేరుతున్న నీరు**

**- నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు**



చారకొండ,మార్చి 30 (విజన్ ఆంధ్ర): చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి కాలనీలో సోమవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో గ్రామంలో ఇండ్ల ముందు వర్షపు నీరు చేరి చెరువును తలపించేలా దర్శనమిస్తున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవసరమైన చోట నిర్మించకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు తమకు ఇష్టమైన చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. కొన్నిచోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సరిగా లేకపోవడంతో వర్షపునీలు ఇండ్లలోకి చేరుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదు. దీంతో గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల ముందు నీరు చేరి, డ్రైనేజీలు అపరిశుభ్రంగా మారి దోమలతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, కొన్నిచోట్ల మూసుకుపోయిన డ్రైనేజీలను శుభ్రపరచాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## డిఫెన్స్ డ్రైవింగ్‌తోనే ప్రమాదాలకు చెక్

**సీఐ నరసింహారావు**

తుంగతుర్తి, మార్చి 30( విజన్ ఆంధ్ర ) రహదారి వినియోగంలో ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, డిఫెన్స్ డ్రైవింగ్ పాటిస్తూ నిదానంగా వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించవచ్చని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు.

రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక ప్రజలు, వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, చిన్నారులకు వాహనాలు ఇవ్వడం వల్ల జరిగే అనర్థాలపై వివరించారు.సీఐ నరసింహారావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వాడకం ద్వారా అనుకోని ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు రోడ్డు నియమాలను పాటిస్తూ



సురక్షిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని కోరారు.

ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతోందని, వాహనదారులు నిబంధనలు పాటిస్తూ నిదానంగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాడి పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సినేషన్

దౌల్తాబాద్, మార్చ్ 30(విజన్ ఆంధ్ర): సూరంపల్లి గ్రామంలో పాడి పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఎఫ్ఎండీ వ్యాక్సినేషన్ క్యాంపును సోమవారం నిర్వహించి టీకాలు వేశారు.పశువుల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించేందుకు ఈ వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. పశుసంవర్ధక శాఖ సూచనల మేరకు ప్రతి పాడి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య సంరక్షణలో నిర్లక్ష్యం వహించకూడదని వెటర్నరీ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది నర్సింలు, సమ్మయ్య పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కట్ట నాగరాజు



మాడుగుల, మార్చ్ 30, (విజన్ ఆంధ్ర) మాడుగుల మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట నాగరాజు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి తగ్గ పోరు పాటల పోటీలు నిర్వహించారు. అందులో విజేతగా నిలిచిన కట్ట నాగరాజును జాతీయ స్థాయి తగ్గ పోరు ఆటల పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నల్లచెరువు గ్రామ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య లు గ్రామస్తులతో కలిసి నాగరాజును శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ గ్రామం నుండి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు చాలా గర్వంగా ఉందని చెప్పారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని నాగరాజును అభినందించారు. మట్టిలో మాణిక్యాలు క్రీడారంగంలో రాణించాలని యువకులకు ఆమె సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. తమ వంతు ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. ఏప్రిల్ 8 న కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలో నాగరాజు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పోతురాజు, రాము, జంగయ్య, లక్ష్మణ్, వెంకటయ్య, రమేష్, నరేందర్, మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మహర్దశ

మార్చి 31, 2026 నాటికి సుమారు 1.12 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు జరపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.సొంత ఇల్లు పొందిన లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు కొత్త వస్త్రాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు.నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు లక్ష్మీ మాట్లాడుతూ మేము తరబడి పెంకుటిల్లు లో ఉండేవాళ్ళం. వర్షానికి ఇల్లు కురిసేది, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న మమ్మల్ని పట్టించుకోలేదు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని,తమ సొంతింటి కల నెరవేరిందని,చాల సంతోషంగా ఉందని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు బుగ్గ లక్ష్మి రవి సంతోషం వ్యక్తం చేశారు.మమ్మల్ని గుర్తించి ఇల్లు కట్టించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు,పసుల బుచ్చయ్య,ఉప సర్పంచ్ బేబీఅనిల్,బుగ్గ భాస్కర్,బుగ్గ నవనీత నర్సింలు,బుగ్గ ప్రభాకర్,బుగ్గ రమేష్, దినకర్,మాజీ వార్డు సభ్యులు రామచంద్రి, వెంకమ్మగూడ సర్పంచ్ గోర్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ బుయ్యని వీరేందర్ గౌడ్, సాములయ్య,కావలి కృష్ణ,బుగ్గ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ బదులు మెప్మా ఆధ్వర్యంలో అందించే స్టీల్ బ్యాంకులను వాడాలి

### హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 10 వ వార్డులో చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ చెత్తను వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, ఇంటిలో ఖాళీ ప్రదేశం ఉన్నవాళ్లు తడి చెత్తతో ఎరువు తయారు చేసి ఇంటిలో పెంచుకున్న మొక్కలకు వాడుకోవచ్చన్నారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని, ప్లాస్టిక్ కి బదులుగా మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, చెత్త సేకరించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కాపాడాలంటే చెత్త వేరు చేయాలని,చెత్త వేరు చేసే బాధ్యత ఇంటి యజమానులదేనని,పట్టణాన్ని ఆరోగ్యకరమైన పట్టణంగా తయారు చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ సావుల మంజుల, పర్యావరణ అధికారి రవికుమార్, ఏఎన్ఎం ఇందిరా, బేసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,వార్డ్ ఆఫీసర్ బూరుగు రవి, ఆర్పి పద్మ, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, జవాన్ ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సోదర భావం మానవత్వంతో విధులు నిర్వహించాలి...

### తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఓదెలు



విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 30) ప్రభుత్వ ఉద్యోగులు మండల ప్రజలకు సోదర భావం, మానవత్వం తో విధులు నిర్వహించి మండల ప్రజల్లో గుండెల్లో నిలవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఆరేపల్లి ఓదెలు అధికారులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఉత్తులువుల మేరకు కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కాచాపూర్ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఓదెలు మాట్లాడుతూ, మండలములోని అన్ని గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ పేద కుటుంబాలకు చెందిన ప్రజానీకం వివిధ అవసరాల కోసం తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయానికి, తమ సమస్యల విన్నపం కోసం రావడం జరుగుతుందని, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సోదర భావ మానవత్వంతో కార్యాలయాలకు వచ్చిన ప్రజల సమస్యను సోదర భావం వ్యక్తం చేస్తూ మానవత్వంతో సమస్యను తెలుసుకొని సమస్య పరిష్కారానికి తమ వంతు కృషిచేసి మండల ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని కోరారు. ఎస్ ఐ శేఖర్ రెడ్డి మాట్లాడారు మాట్లాడుతూ కుల వివక్ష చూపిస్తే చట్టపరంగా శాఖ పరంగా చర్యలు తప్పవని, రెండు గ్లాసుల పద్ధతి కుల వివక్ష చూపిస్తే ప్రియాది చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి మధుకర్, ఎంపీఓ కాసగోని ప్రభాకర్, ఆర్ఐ రాములు, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల గిరిజనుల వాక్యాల్ని ఖండిస్తున్నాం

### దళిత సంఘాల నాయకులు



మంగపేట మార్చి30; (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ మండలంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ అత్యవసర సమావేశం జరుగగా ఈ సమావేశనికి మాల మహానాడు ఏంఆర్పిఎస్ నేతకాని సంఘం వివిధ దళిత సంఘాల నాయకులు హాజరై మాట్లాడుతూ మంగపేట మండలంలోని ఆదివాసీ గిరిజన డోలు దెబ్బ నాయకులు గొప్ప వీరయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన ఉపాధ్యాయ వృత్తి ని ప్రక్కకు పెట్టి మంగపేట మండలంలో దళిత, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల విషయంలో ఇంటి స్థలాలు, ఇండ్లు కట్టుకునే విషయం లో భయభ్రాంతులకు గురించేస్తున్న విషయం లో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ ఇచ్చిన పేపర్ ప్రకటన విషయంలో మన్యసీమ పరిరక్షణ సమితి మంగపేట మండల అధ్యకులు తాటి నాగరాజు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు నల్లేబోయిన లక్ష్మణ్ ఇచ్చిన పేపర్ ప్రకటనలో ఊరికిచ్చి కొడతాం దొంగ అనే ఆన్ పార్లమెంటరీ మాటలు మాట్లాడారు ఈ విషయాన్ని దళిత సంఘాల నాయలందరం తీవ్రంగా ఖండిస్తున్నాం దళితుల అభివృద్ధిని, ఓర్చుకోలేని ఈ నాయకుల ప్రకటనలను తీవ్రంగా తప్పు బడుతున్నాం గొప్ప వీరయ్య ఆగడాలాను ఆపకపోయినా, ఇటువంటి వ్యక్తిగత ప్రకటనలు ఇచ్చిన దళిత సంఘాల తరపున చర్యకు, ప్రతి చర్య ఉంటుందదని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము. గిరిజనులకు,. గాని, గిరిజన చట్టాలకు గాని మేము ఎప్పుడు వ్యతిరేకం కాదు. మంగపేట మండలం లో ప్రజలు రాజ్యాంగ పరిధిలో రాజ్యాంగం ప్రసాధిందించిన హక్కుల విషయంలో వ్యక్తిగత స్వేచ్ఛ విషయం లో ఎవరు ఇబ్బంది పెట్టిన దళిత సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తామని దళిత సంఘాల తరుపున హెచ్చరిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ బసరికాని హరికృష్ణ మైపా లాలయ్య బోడ బొర్రయ్య గాజర్ల రాజు ఎంపెల్లి సమ్మయ్య జాడి సాంబశివరావు బసరికాని నాగార్జున దాసరి ఎల్లన్న గుళ్లగట్టు విజయరావు శశి బూర్గుల సతీష్ జంగం బాను గోమాసు లక్ష్మి నారాయణ, నర్సింగరావు దాసరి బుజ్జి దుర్గం శివ ప్రసాద్ బిక్షపతి నర్సింగరావు పాల్గొన్నారు.



## తానూర్‌లో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్:

తానూర్,మార్చి 30(విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా తానూర్ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సిఐ రవీందర్ నాయక్, ఎస్ఐలు అశోక్, పర్వీన్, జుబేర్ సహా 20 మందికి పైగా సిబ్బంది పాల్గొన్నారు, తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను కలిపి మొత్తం 65 వాహనాలను సీజ్ చేశారు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని అధికారులు సూచించారు.